


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 16 గురువారం | జనవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 121

Navabhoomi daily fallows..




# అరెస్ట్ తప్పదా!?

- నేడు ఈడీ ముందుకు మాజీ మంత్రి కేటీఆర్
- ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ
- జోక్యానికి సుప్రీం నిరాకరణతో పార్టీలో గుబులు
- న్యాయవాదులతో వస్తానన్నట్లుగా సమాచారంలేదన్న ఈడీ

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫార్ములా-ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరు కానున్నారు. ఇదే కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి, నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్విందకుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. అయితే ఏ1గా ఉన్న కేటీఆర్‌ను ఈడీ ఏం అడగనుంది? విచారణ నేపథ్యంలో ఆయనను కేవలం ప్రశ్నించి ఇంటికి పంపుతారా? లేదంటే.. అరెస్టు చేస్తారా? అన్నదానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది. ఈ కేసులో కేటీఆర్ 9న ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. అయితే ఏసీబీ అధికారుల ప్రశ్నలకు సమాధానాలిచ్చి.. సాయంత్రానికి కేటీఆర్ తిరిగి రావడంతో గులాబీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కానీ, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం, దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జోక్యానికి ధర్మాసనం నిరాకరించడంతో ఎదురుదెబ్బ తగిలినట్లయింది. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను కూడా కేటీఆర్ తరఫు న్యాయవాదులు వెనక్కి తీసుకోవడంతో.. అసలు ఏం జరగబోతోందన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. పైగా, ఏసీబీ మరోసారి కేటీఆర్‌ను ప్రశ్నించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండడంతో.. ఈడీ, ఏసీబీ ఎటువంటి చర్యలు తీసుకుంటాయన్న ఆందోళన నెలకొంది. ఈడీ విచారణ తర్వాత అరెస్టు చేస్తారా? ఫార్ములా-ఈ కేసు నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బయట పడతారా? లేదా? అన్న చర్చ గులాబీ శ్రేణుల్లో జరుగుతోంది. హెచ్ఎండీఏ నిధులను కేటీఆర్ సొంతానికేమీ వాడుకోలేదని, ఫార్ములా-ఈ వ్యవహారంలో అవినీతే జరగలేదని బీఆర్ఎస్ నేతలు

# త్వరలో సీఎం మార్పు?

- నవంబర్‌లో కర్నాటకలో కుర్చీ మార్పు
- సిద్ధరామయ్య స్థానంలో డీకే!
- కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం
- నాయకత్వ మార్పుపై ప్రకటనలు చేయరాదని
- కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు

2



**బెంగళూరు-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో మరోసారి కుర్చీలాటకు తెరలేచింది. అక్కడ నాయకత్వ మార్పు చోటుచేసుకునే అవకాశం ఉందని, అయితే ఇది వెంటనే కాకుండా కొద్ది నెలల సమయం తీసుకుంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను తప్పించి, ఆ స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని నియమిస్తారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు అధిష్ఠానం ప్రతిపాదించిన ఫార్ములాయే ఇదని, దాని ప్రకారమే అధికార మార్పిడి చోటుచేసుకుంటుం దని పార్టీలోని ఒక సీనియర్ నేత తెలిపారు. అక్టోబర్-నవంబర్ నాటికి సిద్ధరామయ్య స్థానంలో డీకే అధికారం చేపట్టడం ఖాయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే దీనిపై ఎలాంటి బహిరంగ ప్రకటనలు చేయవద్దని పార్టీ అధిష్ఠానం ఆదేశించినట్టు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. ఈ నెల 13న బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలోనే ఈ విషయాన్ని పార్టీ నేతలకు వెల్లడించినట్టు తెలిసింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రణదీప్ సూర్జేవాల, జైరాం రమేశ్ తదితరులు హాజరయ్యారు.

**నా కుర్చీ ఖాళీ లేదు**

తనను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పిస్తారని జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఖండించారు. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. 'నా కుర్చీ ఖాళీ లేదు. నా పదవి భద్రంగా ఉంది' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తమ మధ్య ఎలాంటి గందరగోళం లేదని, కానీ కొందరు పాత్రికేయులు పనిగట్టుకుని తనను

# 13న రాహుల్ రాక

- కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ సహా టీ కాంగ్రెస్ కీలక నేతల భేటీ
- గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేసీతో చర్చ
- సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభ
- ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ
- కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్టానం నిర్ణయం: టీపీసీసీ నేత మహేశ్




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ సహా రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక భేటీ జరిగింది. రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన, పథకాల అమలుపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో తాజా పరిణామాలపైనా చర్చించారు. కాగా, ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ సహా తెలంగాణ కాంగ్రెస్ నేతలు హాజరైన విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో తెలంగాణకు రాహుల్ ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటిస్తారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్ తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభ ఉండే అవకాశం ఉందని మహేశ్ కుమార్ తెలిపారు. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుందన్నారు. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించామన్నారు. ప్రజల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలకే డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వడం జరుగుతుందని మహేశ్ తెలిపారు.

# స్కిల్ కేసులో బాబుకు ఊరట

- బెయిల్ రద్దు కోరుతూ గత వైసీపీ ప్రభుత్వం వేసిన పిటిషన్ కొట్టివేత
- ఇంటర్‌లొక్యూటరీ దరఖాస్తు వేసిన జర్నలిస్టుపై న్యాయమూర్తి ఆగ్రహం
- మళ్లీ ఇలా చేస్తే తీవ్ర చర్యలని హెచ్చరిక



**అమరావతి-నవభూమి ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ.. గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇప్పటికే చార్జిషీటు దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలేతో కూడిన ధర్మాసనం బుధవారం స్పష్టం చేసింది. ఇప్పటికే చార్జిషీటు దాఖలైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సమర్థించిన ధర్మాసనం.. దానిని రద్దు చేసేందుకు నిరాకరించింది. అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సూచించింది.

ఇంకోవైపు.. ఆయనకు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాలగంగాధర తిలక్ దాఖలు చేసిన ఇంటర్‌లొక్యూటరీ దరఖాస్తును కూడా సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. అసలీ కేసులో మీరెవరు.. మీకేం సంబంధమని జస్టిస్ బేలా త్రివేది ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ దరఖాస్తు వేసేందుకు మీకున్న అర్హత ఏమిటి? బెయిల్ వ్యవహారాల్లో మూడో పక్షం ప్రమేయం ఎందుకు? సంబంధంలేని బెయిల్ వ్యవహారాల్లో ఎలా దరఖాస్తు వేస్తారు? ఇంకోసారి ఇలా జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి' అని తిలక్‌ను హెచ్చరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును 2023 సెప్టెంబరు 9వ తేదీ అర్ధరాత్రి నంద్యాలలో సీఐడీ పోలీసులు అరెస్టుచేశారు. మర్నాడు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. ఆ ఏడాది అక్టోబరు 31న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయనకు తొలుత మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అదే ఏడాది నవంబరు 20న పూర్తిస్థాయి రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. అయితే ఆ బెయిల్ రద్దు చేయాలంటూ ఆ మర్నాడే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# కౌశిక్‌కి పోలీసుల నోటీసులు

- 17న హాజరవుతానని ఎమ్మెల్యే కౌశిక్ జవాబు
- బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై కేసు
- ఈ వ్యవహారంలోనే కౌశిక్ అరెస్టు,బెయిల్‌పై విడుదల
- కేసుల విషయంలో భయపడనని కౌశిక్ స్పష్టీకరణ

2



హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. తాజాగా బుధవారం కూడా తనకు మళ్ళీ పోలీసులు నోటీసులు ఇచ్చారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తనపై అన్యాయంగా కేసులు పెడితే ఇంకా రెట్టింపు ఉత్సాహంతో


**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, తాను కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉందన్న పాడి కౌశిక్ రెడ్డి.. జనవరి 17న హాజరవుతానని జవాబిచ్చారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు గతంలో కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మాసబ్ ట్యాంక్ ఇన్ స్పెక్టర్ పరశురామ్‌ను దర్యాప్తు అధికారికగా డీసీపీ విజయ్ కుమార్ నియమించారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు కౌశిక్ రెడ్డికి విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. కాగా, తన అరెస్టు, కరీంనగర్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో

# కోట్లల్లో పందాలు

- ఏపీలో బరిలో పందెం కోళ్ళు..
- భారీ బెట్టింగులు, వందల కోట్లు కొక్కరకో!!
- పందెం రాయుళ్లు 2 రోజుల నుంచి మకాం
- ఆటకు కోటి.. డబ్బు లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లు
- కొన్ని చోట్ల ఆటకు కోటి రూపాయల బెట్టింగ్ కూడా
- ఫుడ్, లిక్కర్ బిజినెస్ అంతేకాదు యాంకరింగ్ కూడా

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాల హడావిడి కొనసాగుతుంది. ఎక్కడ చూసినా కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో మాత్రమే కాకుండా కృష్ణాజిల్లాలోనూ కోడిపందాలు చాలా చోట్ల కొనసాగుతున్నాయి. కోళ్ళ కాళ్ళకు కత్తులు కట్టి పందాలు కట్టకూడదని, ఎంత హెచ్చరించినా, హెచ్చరికలను తుంగలో తొక్కి కోళ్ళ సమరం రక్తపాతాన్ని సృష్టిస్తుంది. ఏపీలో పందెం కోళ్ళ హవా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న కోడిపందాలలో పాల్గొనేందుకు హైదరాబాద్ తో పాటుగా తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి అనేక ప్రాంతాల నుండి పందెం రాయుళ్లు గత రెండు రోజుల నుంచి ఏపీలోనే మకాం వేశారు. ముఖ్యంగా ఏలూరు జిల్లా దెందులూరు లోనూ , పెదపాడు, పెదవేగి, కైకలూరు, ఉంగుటూరు మండలాల తో పాటు, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, పెద అమిరం, ఉండి, ఆకివీడు ప్రాంతాలలో పందెం రాయుళ్ళు జోరుగా పందాలు కడుతున్నారు. "సంక్రాంతి నుండి నక్కతోక తొక్కే రాశులవారు వీరే!" వందల కోట్ల బెట్టింగులు కోడిపందాలతో పాటు బరుల వద్ద భారీగా పేకాట, గుండాట, కోత ముక్క శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండగ కోడిపందాలలో వందల కోట్లు చేతులు మారినట్లు సమాచారం. ఒక్క కృష్ణా జిల్లాలోనే రెండు రోజుల్లో వంద కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఇక ఉభయ గోదావరి జిల్లాల్లో భారీగా కోడి పందాలు కట్టటంతో వందల కోట్ల మేర బెట్టింగ్‌లు జరుగుతున్నాయని సమాచారం. ఆటకు కోటి.. డబ్బు లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లు కొన్ని చోట్ల ఆటకు కోటి రూపాయల బెట్టింగ్ కూడా వేసి రసవత్తరంగా పందాలను సాగిస్తున్నారు.

# ఆస్కార్ అవార్డులు రద్దు?

- వారంరోజులుగా మండుతున్న లాస్ ఎంజెలిస్
- ఇప్పటి వరకు 25 మంది సజీవదహనం
- అదుపులోకి రాని మంటలు..మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఇప్పటివరకు 48,500 హెక్టార్ల మేర అడవులు అగ్నికి ఆహుతి
- హాలీవుడ్ బుగ్గి. ప్రముఖుల ఇళ్లన్నీ బూడిదే

2



**లాస్ ఎంజెలిస్-నవభూమిబ్యూరో**

దావానలం బారిన పడిన అమెరికాలోని లాస్ ఏంజిలిస్ రోజురోజుకూ దహించుకుపోతోంది. నగరాన్ని కార్చిచ్చు కమ్మేసింది. ఇప్పటివరకు 25 మంది సజీవదహనం అయ్యారు. మంటలు ఇంకా వ్యాప్తి చెందుతోండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వారం రోజులుగా మంటలు చెలరేగుతూనే ఉంటోన్నాయక్కడ. కిందటి మంగళవారం నాడు ఈ మంటలు అంటుకోగా.. ఈ రోజుకూ లాస్ ఏంజిలిస్ మండుతూనే ఉంది. అగ్నికీలలు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఎనిమిది రోజులుగా మంటల్లో తగుబడుతూనే వస్తోందా మోస్ట్ ఎంటర్‌టైన్మెంట్ సిటీ. ఇప్పటివరకు 48,500 హెక్టార్ల మేర అడవులు అగ్నికి దహించుకుపోయాయంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల

# తిరుపతిలో రచ్చ రచ్చ!

- మోహన్ బాబు వర్సెస్ మనోజ్ బౌన్సర్ల పోరు-
- బౌన్సర్లను చెదరగొట్టేందుకు పోలీసుల లాఠీచార్జ్..
- కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్‌ను పట్టించుకోని మనోజ్
- తాత,నానమ్మల సమాధుల సందర్శన

2



**తిరుపతి-నవభూమి ప్రతినిధి:** తిరుపతి నగరంలో సంక్రాంతి వేళ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. రంగంపేటలోని వివాదాస్పద మోహన్ బాబు యూనివర్శిటీలోకి ఇవాళ వెళ్లేందుకు వచ్చిన ఆయన కుమారుడు మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులకు పోలీసులు కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్‌ను ఇచ్చారు. అయితే మంచు మనోజ్ ఇవేవీ పట్టించుకోకుండా బౌన్సర్ల సాయంతో మోహన్ బాబు యూనివర్శిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో మోహన్ బాబు వర్సిటీ బౌన్సర్లు వీరిని అడ్డుకున్నారు. చివరికి పోలీసులు లాఠీచార్జ్ చేసి ఇరు వర్గాల్నీ చెదరగొట్టాయి.

రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్శిటీలో మోహన్ బాబు తల్లితండ్రుల సమాధులు ఉన్నాయి. వీటిని దర్శించుకునేందుకు ఇవాళ మంచు మనోజ్-భూమా మౌనిక దంపతులు

# నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజాలో సందడిగా సంక్రాంతి సంబురాలు



**హైదరాబాద్-నవభూమి:** భాగ్యనగరంలో సంక్రాంతి వేడుకలు సందడిగా జరుగుతున్నాయి. నెక్లెస్‌రోడ్ పీపుల్స్ ప్లాజాలో సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కైట్ ఫెస్టివల్‌ను భోగి పండుగ రోజు ప్రారంభించారు. మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్ జరుగనుంది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాసు యాదవ్ పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వద్ద సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. చిన్నారులతో కలిసి పతంగులను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల గీతాలు ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ కళాకారుల ఆటపాటలతో సందడి వాతావరణం నెలకొంది.కైట్ ఫెస్టివల్‌ను చూడటానికి జనం భారీగా తరలి వస్తున్నారు. సందడిగా కైట్స్, స్వీట్ ఫెస్టివల్

పెరేడ్ గ్రౌండ్స్‌లో రెండో రోజు ఇంటర్నేషనల్ కైట్స్, స్వీట్ ఫెస్టివల్ సందడిగా జరిగింది. దేశ విదేశాల పతంగులు ఆకట్టుకుంటున్నాయి. భారీ పతంగులను ఇంటర్నేషనల్ కైట్ ప్లయర్స్ ఎగరవేస్తున్నారు. స్వీట్ ఫెస్టివల్‌లో 130 రకాల దేశీయ స్వీట్స్ నోరూరిస్తున్నాయి. స్వీట్ ఫెస్టివల్‌లో 200లకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు.
సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారుల ఆటపాటలు



# కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు: ఎంపీ ధర్మపురి ఆగ్రహం..



**హైదరాబాద్-నవభూమి:** సంక్రాంతి పండగ రోజు తెలంగాణ రైతాంగానికి పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోడీ బహుమతిగా ఇచ్చారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఏదో సాధించామని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ఆయన ఆగ్రహించారు. బీఆర్ఎస్ పాలనలో అనేక రంగాలు కుంటుపడిపోయాయని అరవింద్ విమర్శించారు. పదేళ్లలో కరెంటు అదనంగా ఉత్పత్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే జైలుకు వెళ్లి వచ్చారని, ఇప్పుడు కేటీఆర్ సైతం జైలుకు వెళ్తారని ఎంపీ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడడం అనవసరమని, ఆ పార్టీ త్వరలో భూస్థాపితం అవుతుందని ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయశాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదంటూ ఎంపీ చురకలు అంటించారు. దమ్ముంటే తుమ్మల చెరకు ఫ్యాక్టరీలు తెరిపించాలని సవాల్ చేశారు. మంత్రి తుమ్మల లేఖలు రాస్తే పసుపు బోర్డు రాలేదని ఎంపీ ధర్మపురి చెప్పుకొచ్చారు.పసుపు బోర్డు ఏర్పాటులో ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పాత్ర ఎంతో ఉందని ఎంపీ ధర్మపురి తెలిపారు. నిజామాబాద్‌కి పసుపు బోర్డు తీసుకొస్తాననే పూర్తి నమ్మకం తనకు ఉండేదని చెప్పారు. అదే నమ్మకంతో కష్టపడి పని చేసినట్లు చెప్పుకొచ్చారు. తన ప్రయత్నాలు ఫలించి సంక్రాంతి పండగ రోజు బోర్డును రైతన్నలకు ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నేపథ్యంలో ఎన్నో రాజకీయాలు జరిగాయని, 2019 నుంచి ఇప్పటివరకూ తనను ఎలా టార్గెట్ చేశారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసని ఆయన చెప్పుకొచ్చారు. గుండాలను పంపించి తన ఇళ్లపై దాడి చేశారని, అయినా తాను మాత్రం తలొగ్గలేదని అన్నారు.

బాధ్యత పెరిగింది..

తెలంగాణ బీజేపీ నేతల కృషి ఫలితంగానే 33 ఏళ్ల తర్వాత దేశంలో పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందని ఎంపీ అరవింద్ చెప్పారు. పసుపు బోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డి ఎంపికయ్యారని, తన రాజకీయ ఎదుగుదలలో ఆయన పాత్ర ఎంతో ఉందని అరవింద్ తెలిపారు. పల్లె గంగారెడ్డిది రైతు కుటుంబమని, దీని వల్ల అన్నదాతల కష్టాలు ఆయనకు బాగా తెలుస్తాయని చెప్పారు. దీని వల్ల వారికి మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉంటుందని ఎంపీ చెప్పుకొచ్చారు. పల్లె గంగారెడ్డి కష్టజీవని పసుపు రైతుల ఆదాయం రెట్టింపు చేసే చర్యలు ఆయన చేపడతారని అరవింద్ చెప్పుకొచ్చారు. పసుపు బోర్డు రావడంతో ఆయనపై మరింత బాధ్యత పెరిగిందని ఎంపీ అరవింద్ చెప్పారు.


కొందరికే కాదు..పసుపు బోర్డు వల్ల కేవలం పసుపు రైతులకే ఉపయోగం ఉంటుందని కొంతమంది భావిస్తున్నారని, కానీ దాని వల్ల అందరికీ లాభం ఉంటుందని ఎంపీ అరవింద్ చెప్పారు. మరిన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చుకుంటే పసుపు మాత్రమే కాకుండా ఇతర పరిశ్రమలు సైతం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నిజామాబాద్‌లో అల్లం, పసుపు, కూరగాయలు అనేక పంటలు పండుతాయని ఆ రైతలకూ లబ్ధి చేకూరే అవకాశం ఉందని చెప్పారు. అలాగే నిజామాబాద్ ప్రాంతంలో బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారని, ప్రస్తుతం వారి జీవనోపాధి తక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. పసుపు బోర్డుతో వారికీ ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. నిజామాబాద్ ప్రజలకు లిక్కర్ వద్దు పసుపు బోర్డు ముద్దంటూ ఆయన స్లోగన్ చెప్పారు. తాను రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చానని, భవిష్యత్తులో మరిన్ని హామీలు నెరవేరుస్తానని చెప్పుకొచ్చారు. నిజామాబాద్‌లో 10 రైల్వే ఆర్వోబీలు నిర్మించాలని, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ తాను ముందుకెళ్తానని ఎంపీ అరవింద్ చెప్పారు.

# కలకలం రేపుతున్న జంట హత్యలు.. మృతదేహాలు ఎలా దొరికాయంటే..

**హైదరాబాద్-నవభూమి:** నార్సింగి(లో దారుణ ఘటన వెలుగు చూసింది. సంక్రాంతి వేళ జంట హత్యల్న స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. పుప్పాల్‌గూడ అనంత పద్మనాభస్వామి దేవాలయం గుట్టపై ఇద్దరి మృతదేహాలు కనిపించడం స్థానికులను భయాందోళనలకు గురి చేస్తోంది. సంక్రాంతి సందర్భంగా స్థానికంగా ఉండే చిన్నారులు, యువకులు గాలిపటాలు ఎగరవేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు వారు అనంత పద్మనాభస్వామి గుట్టపైకి వెళ్లాలని నిశ్చయించుకున్నారు. దీంతో చిన్నారులు, యువత అంతా కలిసి గుట్టపైకి చేరుకున్నారు.అయితే గాలిపటాలు ఎగరవేస్తుండగా అవి తెగిపడడంతో పక్కనే ఉన్న పొదల్లోకి యువకులు వెళ్లారు. అక్కడ కనిపించిన దృశ్యాలు చూసి వణికిపోయారు. పొదల్లోకి వెళ్లిన యువకులకు ఇద్దరి మృతదేహాలు కనిపించడంతో వారి నోట మాట రాలేదు. దీంతో వెంటనే అక్కడ్నుంచి పరుగులు పెట్టారు. అనంతరం100కి డయల్ చేసి సమాచారాన్ని పోలీసులకు అందించారు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులతో కలిసి మృతదేహాలను పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ బృందాలు సైతం రంగంలోకి దిగి వివరాలు సేకరించే పనిలో పడ్డాయి.

మృతుల్లో ఓ మహిళ, మరో వ్యక్తి ఉన్నట్లు నార్సింగి పోలీసులు గుర్తించారు. గుర్తుతెలియని దుండగులు మహిళపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహిళతో ఉన్న వ్యక్తిని అతి దారుణంగా హత్య చేసినట్లు గుర్తించారు. అతని తలను బండరాయితో మోది హత్య చేసి అనంతరం మృతదేహాన్ని తగలబెట్టారని తెలిపారు. ఇద్దరి మృతదేహాలు ప్రస్తుతం గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. అయితే ముందుగా మహిళపై హత్యాచారం చేసి అనంతరం అతడిని అంతమ్మొందించినట్లు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున ఖాళీ మద్యం సీసాలను పోలీసులు గుర్తించారు. నిందితులు మద్యం మత్తులో హత్యలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

# కుంభమేళా యాత్రికులకు కొత్త వెబ్ యాప్.. లాగిన్ లేకుండా ఘాట్‌లు, పార్కింగ్ సమాచారం..




**హైదరాబాద్-నవభూమి:** మహా కుంభమేళా 2025 యాత్రికుల కోసం ఎస్రి ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కుంభలొకేటర్ అనే వెబ్ యాప్‌ను ప్రారంభించింది. దీనిలో లాగిన్ కాకుండానే ఈ యాప్ వినియోగించడం ప్రత్యేకత. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

కుంభమేళా యాత్రికులకు కొత్త వెబ్ యాప్.. లాగిన్ లేకుండా ఘాట్‌లు, పార్కింగ్ సమాచారం..

పపంచంలోనే అత్యంత ప్రముఖమైన ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఒకటి మహా కుంభమేళా ఈసారి ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26, 2025 వరకు ఈ వేడుక జరుగుతోంది. ఈ ఉత్సవానికి ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే యాత్రికులకు ఆధ్యాత్మిక ప్రయాణం మరింత సులభతరం చేసేందుకు ఎస్రి ఇండియా కొత్తగా 'కుంభలొకేటర్' అనే వెబ్ యాప్ ప్రారంభించింది. ఈ యాప్ యాత్రికులకు కీలకమైన సమాచారాన్ని ఒకే చోట అందించడానికి రూపొందించబడింది. ఈ యాప్ ద్వారా యాత్రికులు సులభంగా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవచ్చు. ఆ క్రమంలో కుంభమేళా పరిసరాల్లో ఉండే అనేక

ఎస్రి ఇండియా రూపొందించిన 'కుంభలొకేటర్' వెబ్ యాప్ యాత్రికులకు, మహా కుంభమేళా ప్రాంతాన్ని సులభంగా నావిగేట్ చేయడానికి అనేక సహాయాలను అందిస్తుంది. ఈ యాప్‌లో భాగంగా యాత్రికులు స్నానపు ఘాట్‌లు, పార్కింగ్, రోడ్లపై ప్రత్యక్ష ట్రాఫిక్ సమాచారం, వాతావరణ తాజా సమాచారం తెలుసుకోవచ్చు. దీంతోపాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, తప్పిపోయిన, దొరికిన కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, అగ్నిమాపక కేంద్రాలు, ఆసుపత్రులు, ఇ-రిక్షా స్టాండ్‌లు వంటి అనేక ముఖ్యమైన ప్రదేశాలను ఈ యాప్ ద్వారా నావిగేట్ చేయవచ్చు.

అంతర్జాల ఆధారిత సమాచార సౌకర్యాలు

ఈ వెబ్ యాప్ ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషులో అందుబాటులో ఉంది. ఈ వెబ్ యాప్‌ను యాత్రికులు ఎటువంటి లాగిన్ లేదా డౌన్లోడ్ అవసరం లేకుండా ఉపయోగించుకోవచ్చు. యాత్రికులు వారి ఫోన్లలో వెబ్ యాప్‌ను ప్రదర్శించడం ద్వారా సులభంగా వారి గమ్య స్థానానికి చేరుకోవచ్చు. గూగుల్ మ్యాప్‌లా ఇది ఇంటరాక్టివ్, రియల్-టైమ్ మ్యాప్‌లను అందిస్తుంది. తద్వారా యాత్రికులు సులభంగా ఆయా ప్రదేశాలకు నావిగేట్ అవుతారు. మహా కుంభమేళా సందర్శకుల కోసం అతి ముఖ్యమైన సమాచారం ఈ యాప్‌లో పొందుపరచబడింది.

భద్రతపై ఫోకస్

భద్రత కోసం కూడా ఈ యాప్ కీలకమైన సేవలను అందిస్తుంది. పుణ్యక్షేత్రంలో విస్తృతంగా ఉండే ప్రజల రద్దీని అధిగమించి, యాత్రికులు సురక్షితంగా ఉండేందుకు అన్ని సూచనలు ఈ యాప్ ఇవ్వగలదు. తప్పిపోయిన, దొరికిన కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, అగ్నిమాపక కేంద్రాలు, ఆసుపత్రుల ప్రదేశాలు ఈ యాప్‌లో యాత్రికులకు అందుబాటులో ఉంటాయి. ఇది యాత్రికులకు అవసరమైన సమాచారాన్ని తక్కువ సమయంలో ఇవ్వడానికి ఎస్రి ఇండియా అభివృద్ధి చేసింది. "మా లక్ష్యం, కుంభమేళాకు వచ్చే లక్షలాది యాత్రికుల అనుభవాన్ని మెరుగుపరచడం. ఈ వెబ్ యాప్ ద్వారా అన్ని ఉపయోగకరమైన సమాచారాన్ని ఒకే చోట అందించి, యాత్రికులకు తక్కువ సమయంలో అత్యంత సురక్షితమైన సేవలను అందించగలగడదని ఎస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ అన్నారు.


# కుంభమేళా యాత్రికులకు కొత్త వెబ్ యాప్.. లాగిన్ లేకుండా ఘాట్‌లు, పార్కింగ్ సమాచారం..





**హైదరాబాద్-నవభూమి:** ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఒకటి మహా కుంభమేళా. ఈసారి ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26, 2025 వరకు ఈ వేడుక జరుగుతోంది. ఈ ఉత్సవానికి ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే యాత్రికులకు ఆధ్యాత్మిక ప్రయాణం మరింత సులభతరం చేసేందుకు ఎస్రి ఇండియా కొత్తగా 'కుంభలొకేటర్' అనే వెబ్ యాప్ ప్రారంభించింది. ఈ యాప్ యాత్రికులకు కీలకమైన సమాచారాన్ని ఒకే చోట అందించడానికి రూపొందించబడింది. ఈ యాప్ ద్వారా యాత్రికులు సులభంగా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవచ్చు. ఆ క్రమంలో కుంభమేళా పరిసరాల్లో ఉండే అనేక సౌకర్యాలను ఈ యాప్ ద్వారా పొందవచ్చు.ఎస్రి ఇండియా రూపొందించిన 'కుంభలొకేటర్' వెబ్ యాప్ యాత్రికులకు, మహా కుంభమేళా ప్రాంతాన్ని సులభంగా నావిగేట్ చేయడానికి అనేక సహాయాలను అందిస్తుంది. ఈ యాప్‌లో భాగంగా యాత్రికులు స్నానపు ఘాట్‌లు, పార్కింగ్, రోడ్లపై ప్రత్యక్ష ట్రాఫిక్ సమాచారం, వాతావరణ తాజా సమాచారం తెలుసుకోవచ్చు. దీంతోపాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, తప్పిపోయిన, దొరికిన కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, అగ్నిమాపక కేంద్రాలు, ఆసుపత్రులు, ఇ-రిక్షా స్టాండ్‌లు వంటి అనేక ముఖ్యమైన ప్రదేశాలను ఈ యాప్ ద్వారా నావిగేట్ చేయవచ్చు.

అంతర్జాల ఆధారిత సమాచార సౌకర్యాలు

ఈ వెబ్ యాప్ ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషులో అందుబాటులో ఉంది. ఈ వెబ్ యాప్‌ను యాత్రికులు ఎటువంటి లాగిన్ లేదా డౌన్లోడ్ అవసరం లేకుండా ఉపయోగించుకోవచ్చు. యాత్రికులు వారి ఫోన్లలో వెబ్ యాప్‌ను ప్రదర్శించడం ద్వారా సులభంగా వారి గమ్య స్థానానికి చేరుకోవచ్చు. గూగుల్ మ్యాప్‌లా ఇది ఇంటరాక్టివ్, రియల్-టైమ్ మ్యాప్‌లను అందిస్తుంది. తద్వారా యాత్రికులు సులభంగా ఆయా ప్రదేశాలకు నావిగేట్ అవుతారు. మహా కుంభమేళా సందర్శకుల కోసం అతి ముఖ్యమైన సమాచారం ఈ యాప్‌లో పొందుపరచబడింది.

భద్రతపై ఫోకస్

భద్రత కోసం కూడా ఈ యాప్ కీలకమైన సేవలను అందిస్తుంది. పుణ్యక్షేత్రంలో విస్తృతంగా ఉండే ప్రజల రద్దీని అధిగమించి, యాత్రికులు సురక్షితంగా ఉండేందుకు అన్ని సూచనలు ఈ యాప్ ఇవ్వగలదు. తప్పిపోయిన, దొరికిన కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, అగ్నిమాపక కేంద్రాలు, ఆసుపత్రుల ప్రదేశాలు ఈ యాప్‌లో యాత్రికులకు అందుబాటులో ఉంటాయి. ఇది యాత్రికులకు అవసరమైన సమాచారాన్ని తక్కువ సమయంలో ఇవ్వడానికి ఎస్రి ఇండియా అభివృద్ధి చేసింది. "మా లక్ష్యం, కుంభమేళాకు వచ్చే లక్షలాది యాత్రికుల అనుభవాన్ని మెరుగుపరచడం. ఈ వెబ్ యాప్ ద్వారా అన్ని ఉపయోగకరమైన సమాచారాన్ని ఒకే చోట అందించి, యాత్రికులకు తక్కువ సమయంలో అత్యంత సురక్షితమైన సేవలను అందించగలగడదని ఎస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ అన్నారు.



# కేటీఆర్ అరెస్ట్ తప్పదా!?

అంటున్నారు. ఈ కేసు నుంచి ఆయన బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. విచారణకు న్యాయవాదితో వస్తానంటూ కేటీఆర్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని ఈడీ వర్గాలు తెలిపాయి.

డిస్మిస్ చేయలేదు: బీఆర్ఎస్ లీగల్ సెల్

కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఆర్‌పై సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేయలేదని బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి సోమ భరత్‌కుమార్ తెలిపారు. న్యాయనిపుణుల సూచన మేరకు పిటిషన్‌ను కేటీఆర్ తరఫు న్యాయవాది వెనక్కి తీసుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై దుష్ప్రచారం తగదన్నారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచేందుకే కేటీఆర్ ఫార్ములా-ఈ రేసు నిర్వహించారని, కానీ.. ఆయనపై రాజకీయ కక్షతో బూటకపు కేసు పెట్టారని ఆరోపించారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, అందుకే విచారణను కేటీఆర్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు

ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెలలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత.. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ)తోపాటు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచ్ఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ అయిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు రెండు విడతలుగా దాదాపు రూ.46 కోట్లను విదే శీ కరెన్సీ రూపంలో చెల్లించడంపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ చెల్లింపులకు సంబంధించిన ఇన్వాయిసలు ఎఫ్ఈవో నుంచి అందిన తర్వాత అర్వింద్‌కుమార్, కేటీఆర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తాను ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చానని బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే ఈడీ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఏదైనా విదేశీ కంపెనీకి విదేశీ కరెన్సీలో డబ్బు పంపించాలన్నప్పుడు రిజర్వ్ బ్యాంకు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ, ఇలాంటి అనుమతులేవీ పొందకుండా, క్యాబినెట్ నుంచి, ఆర్థికశాఖ నుంచి అనుమతులు లేకుండా నిధుల బదిలీ జరిగిందనే విషయంలో ఎవరె వరి పాత్ర ఎంత అనే కోణంలో ఈడీ అధికారులు ఇప్పటికే ఒక



అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

**కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు!**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో ఈడీ, ఏసీబీ విచారణకు హాజరు కావాల్సిందేనన్న హైకోర్టు ఆదేశాల విషయంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ కేటీఆర్ చేసిన అభ్యర్థనకు హైకోర్టు నిరాకరించడం, దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. అయితే ప్రస్తుత దశలో తాము జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పీబీ వర్లేతో కూడిన ధర్మాసనం బుధవారం స్పష్టం చేసింది. దీంతో కేటీఆర్ తన క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. అంతకుముందు కేటీఆర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13.1ఏ వర్తించదని, కేటీఆర్ ఒక్క రూపాయి అయినా తీసుకున్నారంటూ ఎవరూ ఆరోపించలేదని అన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న అంశాలు విధానపరమైన లోపాలకు సంబంధించినవని వారు చెప్పారు. ఇది పూర్తిగా రాజకీయంగా కక్షసాధింపు కేసుగా అభివర్ణించారు. ఫార్ములా-ఈ రేసుల ద్వారా రాష్ట్ర గత ఏడాది రూ.700 కోట్లు ఆర్జించినట్లు తెలిపారు. ఈ రేసులను కొనసాగించేందుకే కేటీఆర్ ప్రయత్నించారని చెప్పారు. అయితే విచారణ జరుగుతున్న ఈ దశలో కోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. ఈ అభిప్రాయంతో సుప్రీంకోర్టు కూడా ఏకీభవించింది.

అసలు అధికారులు అవినీతికి పాల్పడరంటే నమ్మే పరిస్థితి ఉందా? అని జస్టిస్ బేలా త్రివేది వ్యాఖ్యానించారు. కాగా, న్యాయపరమైన సలహాకు అనుగుణంగా తాము పిటిషన్‌ను ఉపసంహరించుకున్నామని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. ఈ కేసులో ఏ కోర్టులోనైనా అప్పీలు చేసుకునే అవకాశం తమకు ఉందన్నారు.

# కౌశిక్‌కి పోలీసుల నోటీసులు

**(1వపేజీ తరువాయి)**ప్రశ్నిస్తామని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైడి కౌశిక్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ శిక్షణ ఇచ్చిన బిడ్డను ఏ మాత్రం భయపడను అని చెప్పుకొచ్చారు. తాను తప్పు చేసినట్లు రుజువైతే ఉరి తీయండని కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే.. జనవరి 16 హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలంటూ నోటీసులు ఇచ్చారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఆరోజు కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో రైతు భరోసా, రుణమాఫీ గురించి ప్రశ్నిస్తే.. ఎమ్మెల్యే సంజయ్ దాడి చేశారని ఆరోపించారన్నారు. ఆరోజు మంత్రి శ్రీధర్ బాబు కూడా వేలబీఆర్ఎస్ బీఫారంపై గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ ను ప్రశ్నిస్తే.. తనపై కేసులు పెడతారా? అంటూ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. తనపై చీటింగ్, హత్య కేసులు లేవని.. అదే రేవంత్ రెడ్డిపై 82కుపైగా కేసులు ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డిపై మొదటి కేసే చీటింగ్ కేసు అని కౌశిక్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# త్వరలో సీఎం మార్పు?

**(1వపేజీ తరువాయి)**తప్పిస్తారని ప్రచారం చేస్తున్నారని, అలాంటిదేమీ జరగదని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా విందుకు మంత్రులు హాజరైతే చాలు మీడియా ఊహాగానాలు చేస్తుందనిఅన్నారు.

**నేనెందుకు ముఖ్యమంత్రి కాకూడదు?**

ఒక పక్క కర్ణాటకలో సీఎంను మారుస్తారని ప్రచారం జరుగుతున్న వేళ దళితుడినైన తాను ముఖ్యమంత్రిని ఎందుకు కాకూడదని ఎక్సైజ్ శాఖ మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్ ప్రశ్నించారు. 'నేను దళితుడిని, దళితులు ఎందుకు ముఖ్యమంత్రి అవ్వకూడదు? నేనెందుకు ఆ పదవిని చేపట్టకూడదు. నేను ముఖ్యమంత్రిని అయితే ఎవరు అభ్యంతరం చెబుతారు?' అని ఆయన మీడియాతో పేర్కొన్నారు.

సీఎల్పీ సమావేశం తన పేరును ఆమోదిస్తుందో లేదో తెలియదు కానీ, ఈ అంశాలన్నీ కీలక పాత్ర పోషిస్తాయని, అధిష్ఠానం నిర్ణయిస్తే తానే ముఖ్యమంత్రిని అవుతానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని మార్చే నిర్ణయం అధిష్ఠానిదేనని ఆయన స్పష్టం చేశారు. మూడు ఆవుల పొదుగులను నరికివేసిన ఘటనపై బీజేపీ నిరసన తెలపడాన్ని ఆయన ప్రస్తావిస్తూ దళితులను హత్య చేసినప్పుడు బీజేపీ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు.

# కోట్లల్లో పందాలు

**(1వపేజీ తరువాయి)**నిన్న ఒక్కరోజే భీమవరంలో 150 కోట్ల బెట్టింగ్ నడిచింది. ఈరోజు కనుమ.. నేడు మరింతగా పందెంరాయుళ్లు రెచ్చిపోతారన్న అంచనాలు ఉన్నాయి.. కరెన్సీని లెక్కపెట్టేందుకు మనీ కౌంటింగ్ మిషన్లు కూడా తెచ్చి, సకల సౌకర్యాలతో అక్కడ భారీగా ఏర్పాట్లు చేశారు. మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఫుడ్, లిక్కర్ బిజినెస్ అంతేకాదు కోడిపందాలు నిర్వహించే చోట యాంకర్ లను కూడా పెట్టి యాంకరింగ్ చేయిస్తున్నారు అంటే కోడిపందాల జోరు ఎలా ఉంటుందో అర్థం అవుతుంది. ఇక కోడి పందాలు నిర్వహించే చోట మద్యం ఏరులై పారుతుంది. బరిలో పోరాడి చనిపోయిన కోళ్ళను వండి వడ్డిస్తున్నారు. తిన్న వారికి తిన్నంత, తాగినోళ్ళకి తాగినంత అన్న చందంగా పరిస్థితి ఉంది. ఫుడ్ మరియు లిక్కర్ బిజినెస్ ఈ మూడు రోజులు మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నట్టు సాగుతుంది. %=వఞశీఎవలఅవవు ఖీశీతీ ¯శీబ% "కనుమ రోజు ప్రయాణాలు ఎందుకు చేయకూడదు? ఊరు దాటితే ఏమవుతుంది?" కోడి పందాల పేరుతో వందల కోట్లు కొక్కరకో ఇక భారీగా నిర్వహించే కోడి పందాలు చూడాలంటే కచ్చితంగా ఎంట్రీ పాస్ లు ఉండాలి. పాస్ లు లేనివారికి లోనికి ఎంట్రీ కష్టమే. ఈసారి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అధికార పార్టీ కనుసన్నలలో ఈసారి కోడిపందాలు జరుగుతున్నట్టు సమాచారం. వందల కోట్ల రూపాయలు కోడి పందాల పేరుతో కొక్కరకో అనిపిస్తున్నారు.

# తిరుపతిలో రచ్చ రచ్చ!


**(1వపేజీ తరువాయి)**వర్సిటీకి వచ్చారు. యూనివర్సిటీలో ఆవరణలో ఉన్న తాత నారాయణస్వామి నాయుడు, నానమ్మ లక్ష్మమ్మల సమాధులను దర్శించుకునేందుకు వీరు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. యూనివర్శిటీలోకి వెళ్లేందుకు కోర్టు ఆంక్షలు ఉన్నాయని మనోజ్ కు తెలిపారు. అయితే తాను చిన్నప్పటి నుంచి ఇక్కడికి వస్తున్నానని, కోర్టు సమాధుల వద్దకు వెళ్లొద్దని చెప్పలేదని వాగ్వాదానికి దిగారు.

మరోవైపు మంచు మనోజ్-భూమా మౌనిక దంపతుల్ని అనుమతించకపోవడంతో వారి బౌన్సర్లు మోహన్ బాబు వర్శిటీ బౌన్లర్లతో దాడికి దిగారు. పరస్పరం వీరు రాళ్లు విసురుకున్నారు. పోలీసులు లాఠీచార్జ్ చేసి వీరిని నియంత్రించారు. అనంతరం కేవలం దండం పెట్టుకుని వస్తానని చెప్పడంతో మంచు మనోజ్ దంపతుల్ని పోలీసులు లోపలికి అనుమతించారు. దీంతో సమాధుల వద్దకు వెళ్లిన వీరు.. కాసేపటికి బయటికి వచ్చి తిరిగి వెళ్లిపోయారు. అనంతరం గొడవ సద్దు మణిగింది. అసలు ఈ వివాదానికి ప్రదాన కారణం మోహన్ బాబు వర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై మంచు మనోజ్ ప్రశ్నిస్తుండమే.

# నాలుగు సంక్షేమ పథకాల సమీక్ష: జనగామ కలెక్టరు

**జనగామ-నవభూమిప్రతినిధి:**జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల (జనగామ, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి) వారీగా ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు)లి విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.



# నెమలి పుంజు దెబ్బ - రసంగి అబ్బ... పందెంలో కోటి గెలిచిన కోడి!



**తాడేపల్లిగూడెం-నవభూమి:** సంక్రాంతి పండుగ సంబరాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అంబరాన్ని అంటాయి. పట్టణాలను వదిలి పల్లెలకు చేరిన జనాలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా పిండి వంటలు, రంగవల్లులు ఒకెత్తు అయితే.. కోడి పందేల సందడి మరొకెత్తు అన్నట్లుగా సాగింది. ఈ సారి కోస్తాంధ్రలో మాత్రమే కాకుండా.. సీమలోనూ కోడిపుంజులు సందడి చేశాయి. ఈ సందర్భంగా... కోడిపందేలపై కోట్ల వర్షం కురిసింది. ఈ క్రమంలో ప్రధానంగా కోటి రూపాయలకు పైగా గెలిచిన కోడి పందెం విషయం నెట్టింట వైరల్ గా మారింది. ఈ పందెం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరిగింది. తాడేపల్లిలోని పైబోయిన వెంకట్రామయ్య కోడి పందేల బరిలో ఈ పందెం నిర్వహించారు. ఈ పందెంపై సంక్రాంతి సంబరాలకు ముందు నుంచే చర్చ జరుగుతుందని అంటున్నారు.మంగళవారం సంక్రాంతి రోజున ఈ పందెం నిర్వహించగా.. ఈ పందెంలో గుడివాడ ప్రకార రావుకు చెందిన నెమలి పుంజు - రత్తయ్యకు చెందిన రసంగి పుంజు పోటీ పడ్డాయి. ఈ సమయంలో రూ.1.25 కోట్లతో కోళ్లను పందెం బరిలోకి దింపారు. ఈ సమయంలో రెండు కోళ్ల మధ్య పందెం రసవత్తరంగా జరిగింది. మరోపక్క పుంజులపై బెట్టింగులు భారీగా జరిగినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో అత్యంత రసవత్తరంగా జరిగిన ఈ పందెంలో గుడివాడ ప్రభాకర్ కు చెందిన నెమలి పుంజు విజేతగా నిలిచింది. ఈ పందెంలో రత్తయ్య రసంగి పుంజు ఓడిపోవటంతో చాలా మంది లక్షల్లో నష్టపోయినట్లు చెబుతున్నారు. మరోపక్క గుడివాడ ప్రభాకర్ రావు అనుచరులు.. ఆయన కోడిపై బయటి పందెం కాసినవాళ్లు సంబరాలు చేసుకుంటున్నారని అంటున్నారు.

## రష్యా యుద్ధంలో భారతీయుడు మృతి... కేంద్రం సీరియస్ డిమాండ్!



**న్యూఢిల్లీ-నవభూమి:** రష్యా సైన్యంలో పనిచేస్తున్న కేరళకు చెందిన టీబీ బినిల్ (32) అనే యువకుడు మరణించారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఇదే సమయంలో.. బినీల్ సమీప బంధువు టీకే జైన్ (27)కు గాయాలయ్యాయి. బినిల్ చనిపోయిన విషయాన్ని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం తెలియజేసిందని అతడి బంధువులు తెలిపారు. ఈ విషయం తెలిసి బినిల్ భార్య షాక్ కు గురయ్యారని అంటూన్నారు. ఆయనను రష్యా నుంచి సేఫ్ గా తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్న సమయంలోనే ఈ విసాద వార్త వినాల్సి వచ్చిందని వాపోయారు. బినిల్ మృతిచెందడాన్ని భారత విదేశాంగశాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా... బినిల్ మృతి చెందిన విషయాన్ని అటు మాస్కో లోని రష్యన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. ఇటు ఢిల్లీలోని రష్యన్ రాయబార కార్యాలయ్యం అధికారులతోనూ మాట్లాడామని.. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మిగిలిన భారతీయులను అక్కడ నుంచి పంపించాలని డిమాండ్ చేసినట్లు తెలిపింది. ఇదే సమయంలో బినిల్ మృతి పట్ల కేంద్ర విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా... బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. మృతదేహాన్ని త్వరగా భారత్ కు రప్పించేందుకు రష్యాన్ అధికారులతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో గాయపడిన జైన్ ను ఇండియాకు పంపించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ లో పోల్ పెట్టారు. కాగా... గతేడాది రష్యాలోని కజాన్ లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సు సమయంలో ఈ అంశాన్ని భారత్ లేవనెత్తిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ పుతిన్ మధ్య చర్చలు జరిగాయని అప్పట్లో భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ తెలిపారు. రష్యా అంగీకరించడం వల్ల చాలా మంది భారతీయులు స్వదేశానికి రాగలిగారని ఆయన ప్రకటించారు.

## వయనాడ్ విపత్తుపై కేరళ సర్కార్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ-నవభూమి:** కరళ లోని వయనాడ్ లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంతైన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంతైన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడింది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది.కాగా, గతేడాది జులై 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

## ఆర్మీ అమ్ములపొదిలోకి 100 రోబోటిక్ డాగ్స్..

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత 77వ సైనిక దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని పుణె సిటీ లో నిర్వహించిన ఆర్మీ పరేడ్‌లో రోబోటిక్ డాగ్స్ తో చేసిన మార్చ్?పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. పుణెలోని బాంబే ఇంజినీరింగ్ గ్రూప్ కు చెందిన పరేడ్ మైదానంలో ఈ మార్చ్ ఫాస్ట్ జరిగింది.భారత సైన్యానికి చెందిన ప్రత్యేక టీమ్ ఈ మార్చ్‌పాస్ట్ నిర్వహించింది. ఈ టీమ్‌లోని సైనికులు నాలుగు పాదాలతో కూడిన 8 రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో ఈ రోబోలు క్రమశిక్షణతో ముందుకు సాగుతుండగా వాటి వెనుకే సైనికులు నడిచారు. రోబోల నడక శైలి వీక్షకులను ఆకట్టుకుంది. నాలుగు పాదాలతో కూడిన ఈ రోబోలను భారత సైన్యం అత్యాధునిక సాంకేతికతతో తయారు చేయించింది.రక్షణ రంగ పరిశీలకులు వీటిని సాంకేతికతను సంతరించుకున్న కుక్కలు అని అంటున్నారు. ఈ రోబోలను ఢిల్లీకి చెందిన ఏరోఆర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేసింది. అందువల్ల వీటికి 'ఆర్మ్‌వీ మ్యూల్' అని పేరుపెట్టారు. ఇప్పటివరకు ఏరోఆర్క్ కంపెనీ నుంచి భారత సైన్యం దాదాపు 100 రోబోలను కొనుగోలు చేసింది. ఈ రోబోలకు పెట్టిన పేరులోని అనే పదానికి సవివర అర్థం 'మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్'.ఈ రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేయవచ్చు. స్వయం ప్రతిపత్తితోనూ ఇవి పనిచేయగలవు. పెరిమీటర్లు, సైనిక పహారా, రసాయన సంబంధిత ప్రమాదాలు, బయోలాజికల్ దాడులు, న్యూక్లియర్ పదార్థాల పేలుళ్లు సంభవించినప్పుడు ఆర్మ్‌వీ మ్యూల్ రోబోలను మోహరిస్తారు. బాంబులను నిర్వీర్యం చేసేందుకు సైతం వీటిని వినియోగిస్తారు. ఆర్మ్‌వీ మ్యూల్ రోబోలో ప్రధానంగా ఐదు భాగాలు ఉన్నాయి.ఈ రోబోలోని కంప్యూట్ బాక్స్ అనే భాగం రోబోకు మెదడులా సాయం చేస్తుంది. ఈ రోబోలో ఒక బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే రోబో 20 గంటలపాటు పనిచేస్తుంది. రోబో తల వెనుక భాగంలో సెన్సార్స్ ఉంటాయి. వీటి సాయంతో పరిసరాల్లో ఏమేం ఉన్నాయనేది రోబో చూస్తుంది. కాళ్ల సాయంతో రోబో నడకను సాగిస్తుంది.

# బంగ్లా మాజీ ప్రధాని సోదరి కుమార్తె బ్రిటన్‌లో రాజీనామా..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఎపిసోడ్ ఎంత చర్చనీయాంశం అయ్యిందనే సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమెతో ఆర్థిక వ్యవహారాలపై ఆమె సోదరి రెహానా కుమార్తె తులీప్ సిద్ధిఖీపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బ్రిటన్ లో లేబర్ పార్టీ తరుపున పార్లమెంట్ సభ్యులిగా ఉన్న తులీప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అవును... బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఆర్థిక వ్యవహారలపై ఆరోపణలు రావడంతో తులీప్ సిద్దిఖీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా.. బ్రిటన్ అవినీతి నిరోధక శాఖ మంత్రిగా ఉన్న ఆమె తన పదవికి రాజీనామా చేశారు. దీంతో... అసలు ఏమి జరిగింది అనే విషయం చర్చనీయాంశంగా మారింది.. బొమ్మ పడిందని ఆమెను చంపేశాడు! వివరాల్లోకి వెళ్తే... మాజీ ప్రధాని షేక్ హసీనాపై మనీలాండరింగ్, అవినీతి అనుమానాలతో బంగ్లాలో నూతన ప్రభుత్వం ఇటీవల దర్యాప్తు చేపట్టింది. ఆ దర్యాప్తులో తులీప్ సిద్దిఖీ పేరును అక్కడి ప్రభుత్వం దర్యాప్తులో చేర్చింది. 12.65 బిలియన్ డాలర్ల అణువిద్యుత్ ఒప్పందానికి సంబంధంచి ఆర్థిక అవకతవకలు జరిపినట్లు ఆరోపణలు వినిపించాయి. ఈ ఒప్పందంపై షేక్ హసీనా, తులీప్ సిద్దిఖీ లబ్ధిపొంది ఉండవచ్చని బంగ్లాదేశ్ అవినీతి వ్యతిరేక కమిషన్ పేర్కొంది. దీంతో... బ్రిటన్ ప్రభుత్వ స్వతంత్ర నైతిక సలహాదారులను ఆమె సంప్రదించారు. ఇదే సమయంలో తూర్పు లండన్ లో ఒకప్పుడు ఆమె ఉన్న ఇళ్లు.. ఇప్పుడు ఆమె సొంతం అవ్వడంపైనా చర్చ జరుగుతుందని అంటున్నారు. వాస్తవానికి ఆ ఇంట్లో 2009 నుంచి తులిప్ నివసించారు. బంగ్లా ప్రభుత్వం తరుపున న్యావాదిగా పనిచేసిన మొయిన్ ఘనీ దాన్ని ఆమె కుటుంబానికి ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. 2004 తులిప్ సొంతం చెసుకున్న ఆస్తి హసీనా పార్టీ అవామీ లీగ్ కు చెందిన ఓ వ్యక్తికి చెందినదని చెబుతున్నారు. వాస్తవానికి తనపై వచ్చిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలను ఆమె మొదటి నుంచి ఖండిస్తూ వచ్చారు. ఈ సమయంలో బ్రిటన్ ప్రధాని ఖేర్ స్టార్మర్.. తులిప్ కు మద్దతుగా నిలిచారు. ఈ సమయంలో లేబర్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆమెకు ఆర్థిక సేవల పాలసీ పోర్ట్ ఫోలియోను అప్పగించారు. ఈ శాఖ.. మనీలాండరింగ్ కు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది. ఈ సమయంలో తాను ఆ పదవిలో కొనసాగడం సహేతుకం కాదని భావించిన సిద్దిఖీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఆమె.. తాను తప్పుచేశాననే ఆధారాలు ఎక్కడా లేవని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## అటు అధికారం పాయె.. ఇటు కటకటాలపాలాయె..



**సియోల్-నవభూమి:** గతేడాది డిసెంబర్‌లో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ మార్షల్ లా విధించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఆయన ఈ పనికి పూనుకున్నారు. అయితే.. ఈ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో.. తన ప్రకటనను విరమించుకున్నప్పటికీ.. తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలూ డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ మార్షల్ లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. ఈ మేరకు పార్లమెంట్ లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా.. ఈ తీర్మానానికి 204 మంది అనుకూలంగా.. 85 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఆయన అధ్యక్ష అధికారాలు కోల్పోవాల్సి వచ్చింది. అది అక్కడితో అయిపోలేదు. ఎమర్జెన్సీ మార్షల్ లా అమలుచేసిన నేపథ్యంలో దానిపై విచారించేందుకు దర్యాప్తు అధికారులు పలుమార్లు సమన్లు జారీ చేశారు. వాటికి ఆయన స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు అధికారులు. దీంతో.. ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అవును... ఎమర్జెన్సీ ప్రకటించి ఊహించని స్థాయిలో పెను సమస్యలు తెచ్చుకున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ఒక్క నిర్ణయంతో అటు అధ్యక్ష అధికారాలు కోల్పోయిన ఆయన.. ఇటు తాజాగా అరెస్ట్ అయ్యిన పరిస్థితి నెలకొంది. మార్షల్ లా విధించి చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. . బుధవారం తెల్లవారుజామున వందలాది మంది దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసానికి చేరుకున్నారు. ఈ సమయంలో వారిని అధ్యక్ష భద్రతా దళాలు అడ్డుకున్నాయి. అయితే.. కాసేపటికే ప్రతిష్టంభన తొలగిన అనంతరం.. అధ్యక్ష నివాసంలోకి వెళ్లిన దర్యాప్తు అధికారులు.. యూన్ సుక్ యోల్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం భారీ భద్రత నడుమ అక్కడ నుంచి తరలించారు. వాస్తవానికి గతంలోనే ఓ సారి యూన్ సుక్ యోల్ ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అయితే అప్పుడు పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నేడు భద్రతను కట్టుదిట్టం చేశారు. పక్కా ప్లానింగ్ తో తెల్లవారుజామున అరెస్ట్ చేసి, భారీ భద్రత నడుమ నివాసం నుంచి తరలించారు.

## దల్లేవాల్‌కు మద్దతుగా 111 మంది పంజాబీ రైతుల నిరాహార దీక్ష



**న్యూఢిల్లీ-నవభూమి:** పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్.. గత 50 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. హర్యానాలోని ఖనౌరి బోర్డర్ సమీపంలో ఆ 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్ష చేస్తున్నాడు. ఆ రైతుకు తోడుగా ఇప్పుడు మరో 111 మంది పంజాబీ రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. నల్ల దుస్తులు ధరించి ఇవాళ నిరసనకు దిగారు. రైతుల చేపడుతున్న ఆమరణ దీక్షను అడ్డుకునేందుకు హర్యానా బోర్డర్ సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు.దల్లేవాల్ ఆమరణ దీక్ష నేటితో 51వ రోజుకు చేరుకున్నది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు పంజాబీ రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దల్లేవాల్ ఏమీ తినడం లేదని ఇటీవల రైతులు తెలిపారు.సీనియర్ రైతు దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. అతని కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా ఆమరణ దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు.

## ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్.. భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు.కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు.మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

# ఒలిపింక్స్‌లో వచ్చిన పతకంలా లేదు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** గత ఏడాది జరిగిన అతి పెద్ద క్రీడా ఉత్సవం ఒలిపింక్స్‌లో పతకాలు గెలుచుకున్న పలువురు క్రీడాకారులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ఉత్సవం సమయంలో నిర్వాహకులపై విమర్శలు వచ్చాయి. ఏర్పాట్లు సరిగా చేయలేదంటూ క్రీడాకారులు చాలా మంది ఫిర్యాదు చేశారు. ఒలిపింక్స్ క్రీడా ఉత్సవం పూర్తి అయిన తర్వాత కూడా నిర్వాహకుల తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గెలిచిన ఆటగాళ్లకు ఇచ్చిన మెడల్స్ నాశిరకం ఇచ్చారు. దాంతో అవి పాడై పోతున్నాయి. వాటిపై ఉన్న పూత పోతుందని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే నిర్వాహకులు ఆ మెడల్స్‌ను వెనక్కి తీసుకుని వాటి స్థానంలో వేరే మెడల్స్ ఇస్తామని ప్రకటించింది. బొమ్మ పడిందని ఆమెను చంపేశాడు! ఇండియా తరపున కాంస్య పతకం గెలిచిన మను బాకర్ సైతం తన పతకం విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె తండ్రి మీడియా ముందుకు వచ్చి ఈ విషయమై స్పందించారు. ఆయన మాట్లాడుతూ... మను బాకర్ గెలుచుకున్న కాంస్య పతకంపై ఉన్న పూత పోతుంది. ఆ పతకం ఒలిపింక్స్‌లో వచ్చిన పతకం మాదిరిగా కాకుండా మరీ నాసి రకంగా కనిపిస్తుంది. అందుకే దాన్ని బయటకు తీయకుండా జాగ్రత్తగా దాచి పెట్టాం. దాన్ని బయటకు తీయాలి అంటే మరింతగా పాడైపోతుందేమో అని భయంగా ఉందని. ఇప్పటికే ఆ విషయాన్ని ఒలిపింక్స్ కమిటీకి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. పారిస్ ఒలిపింక్స్‌లో ఇచ్చిన పతకాల విషయంలో చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారు. దాదాపుగా వంద మంది ఆటగాళ్లు ఇప్పటికే తమ మెడల్స్‌ను వెనక్కి ఇచ్చారు. వాటి స్థానంలో వారికి కొత్త మెడల్స్ నాణ్యమైన మెడల్స్‌ను ఇచ్చేందుకు నిర్వాహ కులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇండియా తరపున గెలిచిన ఇతర ఆటగాళ్లకు వచ్చిన మెడల్స్ కూడా రంగు పోయి మసకబారుతున్నట్లుగా కంప్లైట్స్ వస్తున్నాయి. వాటన్నింటిని వెనక్కి ఇచ్చేసి కొత్తవి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయమై ఇండియన్ ఒలిపింక్స్ అసోషియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉష స్పందించారు. పతకం నాణ్యత విషయంలో ఎవరికైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. తాము ఆ మెడల్స్‌ను అంతర్జాతీయ ఒలిపింక్స్ కమిటీకి అందజేస్తాం, వాటి స్థానంలో క్రీడాకారులకు కొత్త మెడల్స్‌ను అందిస్తామని పేర్కొన్నారు. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలా జరగడం ఆశ్చర్యంగా ఉందని సీనియర్ క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# 2 రాష్ట్రాలకు కల్లక్కడల్ ముప్పు.. ఇదెంత డేంజర్ అంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** కేరళ.. తమిళనాడు రాష్ట్రాలకు కల్లక్కడల్ ముప్పు పొంచి ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి ఆయా రాష్ట్రాలను హెచ్చరించింది. వాయుగుండం.. తుపాను.. పెను తుపాను.. సునామీ లాంటివి అందరూ విని ఉంటారు. మరి.. ఈ కల్లక్కడల్ అంటే మిటి? అన్న విషయంలోకి వెళితే..సముద్రంలో హటాత్తుగా సంభవించే మార్పుగా అభివర్ణిస్తారు. ఒక బందిపోటులా దూసుకు వస్తుందని చెప్పాలి. సముద్రం ఒక బందిపోటులా దూసుకొచ్చే తీరును కల్లక్కడల్ గా పేర్కొంటారు. ఎలాంటి వార్నింగ్ లేకుండా గాలులు వీయటాన్ని కల్లక్కడల్ గా పిలుస్తుంటారు. %ూశ్రీంశీ =ఖుం% - రియల్ క్రైమ్ స్టోరీ... బొమ్మ పడిందని ఆమెను చంపేశాడు! హిందూ మహాసముంద్రంలోని దక్షిణ భాగంలో కొన్నిసార్లు వీచే బలమైన గాలులే సముద్రం ఇలా అకస్మాత్తుగా ఉప్పొంగడానికి కారణంగా చెబుతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి సూచన.. వార్నింగ్ ఇవ్వకుండా వీచే బలమైన గాలులుగా దీన్ని చెప్పాలి. స్థానికంగా దీన్ని కల్లక్కడల్ గా వ్యవహరిస్తారు. జనవరి 15 రాత్రి అకస్మాత్తుగా సముద్రంలో వచ్చే ఉప్పెన కారణంగా బలమైన అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీరంలోని వివిధ ప్రాంతాల్లో 0.5 మీటర్ల నుంచి ఒక మీటర్ మేర అలల తాకిడి ఉంటుందని.. సముద్ర ఉప్పెన ముప్పు పొంచి ఉన్నట్లుగా ఇండియన్ నేషనల్ ఫర్ ఓసియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేరళ విపత్తు ప్రతిస్పందన నిర్వాహణ సంస్థ కూడా అలెర్టు అయ్యింది. అధికారుల సూచన మేర తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని సూచన చేశారు. తీరప్రాంత వాసులు ఎట్టి పరిస్థితుల్లోనూ పడవలు.. దేశవాళీ పడవులు వేసుకొని సముద్రంలోకి వెళ్లొద్దన్న ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. ముందుగానే పడవల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలని కోరారు. అంతేకాదు.. ఈ ప్రకటనను వెనక్కి తీసుకునే వరకు పర్యాటకులు ఎవరూ బీచ్ లలో విహారానికి రాకూడదని స్పష్టం చేశారు. అంతేకాదు.. తీర ప్రాంతాల మీద ప్రత్యేకంగా నిఘాను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## హెల్మెట్ పెట్టుకోలేదని పెట్రోల్ పోయని సిబ్బంది.. లైన్‌మెన్ ఏం చేశాడంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్ ఇటీవలే 'నో హెల్మెట్, నో పెట్రోల్' రూల్‌ను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. కొత్త ఏడాది నుంచి ఈ నిబంధనను రాష్ట్రంలో అమలు చేస్తోంది. ఈ నిబంధన ప్రకారం.. హెల్మెట్ పెట్టుకోకుండా వచ్చిన వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయెద్దంటూ ఫ్యూయల్ యాజమానులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో బంక్ సిబ్బంది కూడా ఈ రూల్‌ను కచ్చితంగా పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఈ కొత్త రూల్ కారణంగా ఓ పెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది.విద్యుత్ విభాగంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో అతను హెల్మెట్ పెట్టుకోలేదు. దీంతో అతడికి పెట్రోల్ పోసేందుకు బంక్ సిబ్బంది నిరాకరించారు. శిరస్త్రాణం లేకుంటే పెట్రోల్ పోయొద్దని తమకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయంటూ చెప్పారు. దీంతో ఆగ్రహించిన సదరు లైన్‌మెన్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌పైకి ఎక్కి బంక్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.


## 2 అంతస్థుల భవంతి అమ్మకం

హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493

## హెల్మెట్ పెట్టుకోలేదని పెట్రోల్ పోయని సిబ్బంది.. లైన్‌మెన్ ఏం చేశాడంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్ ఇటీవలే 'నో హెల్మెట్, నో పెట్రోల్' రూల్‌ను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. కొత్త ఏడాది నుంచి ఈ నిబంధనను రాష్ట్రంలో అమలు చేస్తోంది. ఈ నిబంధన ప్రకారం.. హెల్మెట్ పెట్టుకోకుండా వచ్చిన వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయెద్దంటూ ప్యూయల్ యాజమానులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో బంక్ సిబ్బంది కూడా ఈ రూల్‌ను కచ్చితంగా పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఈ కొత్త రూల్ కారణంగా ఓ పెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. విద్యుత్ విభాగంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో అతను హెల్మెట్ పెట్టుకోలేదు. దీంతో అతడికి పెట్రోల్ పోసేందుకు బంక్ సిబ్బంది నిరాకరించారు. శిరస్త్రాణం లేకుంటే పెట్రోల్ పోయొద్దని తమకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయంటూ చెప్పారు. దీ ం త ో ఆగ్రహించిన సదరు లైన్‌మెన్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌పైకి ఎక్కి బంక్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం తనకేమీ తెలీనట్టు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అతను విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి.



## మార్చురీ వ్యవస్థ మెరుగుపడాలి...!

న్యాయ ప్రక్రియలకు సహాయపడటానికి వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించే వైద్యశాఖను న్యాయ వైద్యశాస్త్రం అంటారు ఇందులో భాగంగా మరణానంతర పరీక్షలు, గాయాల విశ్లేషణ, మానభంగాల బాధితుల నుంచి సాక్ష్యాలు సేకరించడం, విశ్లేషించడం వంటివి చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విభాగాన్ని సమూల ప్రక్షాళన చేసేందుకు, హైకోర్టు క్రిమినల్ అప్పీల్ నెం. 326 ఆఫ్ 2017లో వెల్లడించిన ఆదేశాలను అనుసరించి, ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించింది (జీవో: 129, 16-10-2024). హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో శవపరీక్షల నిర్వహణలో పాటించాల్సిన శాస్త్రబద్ధమైన ప్రమాణాలపైనా, తదనంతరం తయారు చేసే నివేదికల నిబద్ధతపైనా విస్తృత చర్చ జరిపారు.

ఆధునిక సమాజంలో ప్రజల అసహజ మరణాలకు గల కారణాలను తెలుసుకోవడం, దోషులను శిక్షించడం, నేరాలను నివారించడం ప్రభుత్వాల బాధ్యత. ఈ ప్రక్రియలో పోలీసులూ, కోర్టులతో పాటు ఫోరెన్సిక్ వైద్యుల పాత్ర చెప్పుకోదగ్గది. మన రాష్ట్రంలో బోధనాసుపత్రులతో పాటు నిర్దేశిత జిల్లా, తాలూకా ఆసుపత్రులలో శవపరీక్షలు నిర్వహిస్తారు. ప్రస్తుత పరిస్థితులలో చాలా చోట్ల ఫోరెన్సిక్ వైద్యులు అందుబాటులో ఉండడంచేత నాణ్యతా ప్రమాణాలతో శవపరీక్షలు నిర్వహించడానికి అవకాశం కలిగింది. హైకోర్టు ఆశించిన విధంగా న్యాయ వైద్యశాస్త్రంలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించడానికి నియమ నిబంధనావళి రూపొందించడం ఈ విశేషజ్ఞుల కమిటీకి పెద్ద కష్టమైన పని కాకపోయినప్పటికీ దానిని ఆచరణలో పెట్టాలంటే మన శవాగారాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉంది.

గతంతో పోల్చుకుంటే కొంత మేర మార్చురీల అభివృద్ధి జరిగింది. కానీ రాష్ట్రంలో చాల చోట్ల శవాలను భద్రపరిచే శీతల వ్యవస్థ అవసరాలకు సరిపోయేలా లేదు. కోల్డ్ స్టోరేజీలను కూడా సరిగా నిర్వహించటం లేదు. మన మార్చురీలలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు, ముఖ్యంగా ద్రవ వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. శవపరీక్షలు చేయడానికి కావల్సిన ఆధునిక పనిముట్లు చాల చోట్ల అందుబాటులో లేవు. ప్రపంచం అంతా ఎలక్ట్రిక్ రంపాలతో పుర్రెలను తొలచి మెదడును పరీక్షిస్తుంటే, మనం మాత్రం పాత పద్ధతిలో ఇంకా సుత్తి, శానం వాడుతుండడం బాధాకరం. శవపరీక్షలు చేసే వైద్యులకి అవసరమైన రక్షణ తొడుగులను, అదనపు పరీక్షలు నిర్వహించడానికి కావల్సిన సరంజామాను సమకూర్చుకోవడం అనునిత్యం ఒక యుద్ధంలా మారింది. కొన్ని అసహజ మరణాలని పరిశోధించడానికి బాడీ శాంపిల్స్‌ని దూరంగా ఉన్న ప్రయోగశాలలకు పంపాలి. అప్పటి దాకా ఆ నమూనాలని కాపాడేందుకు డీప్ ఫ్రీజర్‌లు, ప్రత్యేక సంరక్షణ ద్రవ్యాలు అవసరం అవుతాయి. ఈ మౌలిక సదుపాయాల కల్పన పని నాణ్యతను ఎంతో పెంచుతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలలు విషపదార్థాల వల్ల మరణించినవారి శవపరీక్షలలో సరైన ఫలితాలను అందించలేకపోతున్నాయి. అలాగే అనేక విషాలను గుర్తించడంలో అసమర్థంగా ఉన్నాయి. కాలం చెల్లిన విశ్లేషణాత్మక విషశాస్త్ర పద్ధతులు ఉపయోగించడమే దీనికి ముఖ్య కారణం. ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలల మధ్య, న్యాయ వైద్య విభాగం మధ్య సరిగ్గా సమన్వయం లేకపోవడం వల్ల కొన్ని కేసులలో న్యాయ విచారణ విఫలం అవుతున్నది. ఇంక శవపరీక్ష నివేదికల ప్రమాణాల విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సాఫ్ట్‌వేర్ మన రాష్ట్రంలో కూడా వినియోగిస్తే చాల ఉపయోగకరంగా ఉంటుంది. అవినీతిని నిరోధిస్తూ కొంత పారదర్శకతను సుస్థిరం చేసే అవకాశం ఉంది. హైకోర్ట్ చెప్పిన విధంగా మరణానికి కారణమైన ముఖ్య గాయాలను ఫొటోగ్రాఫ్ లేదా వీడియోగ్రాఫ్ చేసి ఇంటర్‌నెట్‌లో భద్రపరచడం సంవత్సరాల పాటు జరిగే న్యాయ ప్రక్రియను బలోపేతం చేస్తుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలను ఆంధ్రప్రదేశ్ న్యాయ వైద్య వ్యవస్థలో తీసుకురావాలన్న న్యాయమూర్తుల ఉన్నత ఆలోచనకు జోహార్లు. అయితే, ఆ మొత్తం ప్రక్రియ జరగడానికి మన మార్చురీలలో, న్యాయ వైద్య ప్రయోగశాలల్లో, పోలీస్ వ్యవస్థలో, అలాగే వృత్తి పట్ల మన అంకిత భావంలో పెను మార్పులు అవసరం.

# బానిసత్వానికి విముక్తి ఎన్నడు?



శ్రమ దోపిడీ ఓ సామాజిక దురాచారం. సాంకేతిక యుగంలోనూ ప్రపంచవ్యాప్తంగా అనేకమంది శ్రమ దోపిడీకి గురవుతున్నారు. శ్రమకు తగ్గ వేతనాలు అందక.. ఎక్కువ సమయం పని చేస్తూ యజమానుల చేతుల్లో బానిసలుగా మారుతున్నారు. వారి చేతుల్లో బందీలుగా మారిపోయి వెట్టిచాకిరి బాధితులుగా మిగిలిపోతున్న వారు కోకొల్లలు.

ఉపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు వలసపోతున్న వారిలో అత్యధికులు వెట్టిచాకిరి బారిన పడుతున్నారు. ఒక నిర్ణీత సమయం అంటూ లేకుండా వారంతా గొడ్డు చాకిరి చేస్తున్నారు. పొద్దు పొడిచిన దగ్గరి నుంచి పొద్దుపోయే వరకు అహర్నిశలు శ్రమించే వారికి సరైన కూలీ కూడా అందకపోవడం విచారకరం. ఇటుక బట్టీల నుంచి పెద్దపెద్ద పరిశ్రమల వరకు మనకు తారసపడిన వారిని ఒకసారి పలకరిస్తే అసలు విషయం తెలుస్తుంది. వారక్కడ ఇష్టంగా పని చేస్తున్నారా? లేదా బలవంతంగా పని చేయాల్సి వస్తున్నదా? అనేది అవగతం అవుతుంది. అప్పులు, ముందస్తు చెల్లింపుల కారణంగా లక్షల మంది ఇప్పటికీ అయిష్టంగానే వెట్టిచాకిరి చేస్తున్నారు. ఒకరి కింద బానిసలాగా బతకాలని ఎవరికి మాత్రం ఉంటుంది. కానీ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, మన దేశంలో జనాభాకు తగ్గట్టుగా ఉపాధి కల్పన లేకపోవడం తదితర కారణాల వల్ల లక్షల మంది ఈ సామాజిక దురాచారానికి గురవుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం బలవంతంగా పని చేయించడం, మానవ అక్రమ రవాణా నేరం. దాన్ని రూపుమాపడం ప్రభుత్వాల బాధ్యత. వెట్టిచాకిరి బాధితులు ఎక్కడ కనిపించినా వారికి విముక్తి కల్పించి పునరావాసం కల్పించాలి. 1978లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం బాధితుల పునరావాసం కోసం రూ.4,000 ఆర్థిక సాయం చేయాలి. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చట్టంలో పొందుపరిచారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా దీన్ని 2000 సంవత్సరంలో రూ.20 వేలకు, 2022లో రూ.30 వేలకు పెంచారు. ప్రత్యేక పరిస్థితుల్లో పురుషులకు రూ.లక్ష, మహిళలు, బాలలకు రూ. 2 లక్షలు, లైంగిక వేధింపులకు గురైనవారికి రూ.3 లక్షల వరకు పునరావాసం కోసం సాయం చేసేలా జిల్లా కలెక్టర్లకు వెసులుబాటు కల్పించారు. దీంతో పాటు వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందినట్టు ఓ ధ్రువీకరణ పత్రాన్ని కూడా జారీ చేయాలి. విముక్తి పొందిన వారికి ధ్రువపత్రాలు జారీ చేస్తున్న ప్రభుత్వాలు.. బాధితులకు పునరావాసం కల్పించడంలో అలసత్వం వహిస్తున్నాయి. ఆర్థిక సాయం చేయాల్సి ఉండటంతో ఈ విషయంలో ప్రభుత్వాలు వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తున్నది. దీంతో వారంతా కొంతకాలానికి కొత్త ప్రాంతానికి వెళ్లి అక్కడ తిరిగి వెట్టిచాకిరి బాధితులుగా మారుతున్నారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి, వారికి పునరావాసం కల్పించే విషయంలో మన ప్రభుత్వాలు విఫలమయ్యాయనే చెప్పాలి. 1978 నుంచి చూసుకుంటే కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం ఇప్పటివరకు 3,15,302 మంది వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందారు. వారిలో 2,96,305 మందికి ప్రభుత్వం పునరావాసం కల్పించింది.

2030 నాటికి 1.8 కోట్ల మందిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించాలని కేంద్ర ప్రభుత్వం 2016లో సంకల్పించింది. ఆ నాటి నుంచి చూసుకుంటే 32,873 మందికి మాత్రమే విముక్తి కల్పించడం గమనార్హం. అంటే సరాసరి ఏడాదికి సుమారు 4,696 మంది విముక్తి పొందారు. భారత ప్రభుత్వం నిర్దేశించుకున్న 1.8 కోట్ల లక్ష్యంలో ఇది సుమారు 2 శాతం. ఇప్పటి వరకు విముక్తి పొందిన బాధిత కార్మికులు ఎక్కువగా ఐదు రాష్ట్రాల్లోనే ఉండటం గమనార్హం. కర్ణాటక (66,281), తమిళనాడు (65,573), ఒడిశా (51,441), ఉత్తరప్రదేశ్ (42,279), ఆంధ్రప్రదేశ్ (38,141) ముందు వరుసలో ఉన్నాయి. ఇది 84 శాతం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం కింద నమోదవుతున్న కేసుల్లో అత్యధిక శాతం ఎస్సీ, ఎస్టీలే బాధితులుగా ఉండటం బాధాకరం. 2019లో ఈ చట్టం కింద 1,155 కేసులు నమోదవగా.. వాటిలో 96 శాతం బాధితులు ఎస్సీ, ఎస్టీలే. 2020లో నమోదైన 1,231 కేసుల్లో 94 శాతం, 2021లో నమోదైన 592 కేసుల్లో 96 శాతం వారే బాధితులు. నమోదైన కేసుల సంఖ్యతో సమానంగా విముక్తి కల్పించిన వారి సంఖ్య లేకపోవడం విచారకరం. విముక్తి కల్పిస్తున్నప్పటికీ వారి వివరాలు బయటికి రావడం లేదనేది ఓ వాదన. ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, రాజకీయ నేతల హస్తం ఉండటం తదితర కారణాల వల్ల కొన్ని సందర్భాల్లో జిల్లా యంత్రాంగాలు ఈ వివరాలను బయట పెట్టడం లేదని తెలుస్తున్నది. మారుతున్న కాలానికి అనుగుణంగా వెట్టిచాకిరిలోనూ మార్పులు సంభవిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా ఆధునిక బానిసత్వం పుట్టుకొచ్చింది. ఈ బానిసత్వంలో అనేకమంది తమ కుటుంబాల కోసం యాజమాన్యాలను ప్రశ్నించకుండా మిన్నకుంటున్నారు. శ్రమకు తగ్గ వేతనాలు లేకపోయినా సర్దుకుపోతున్నారు. వారికి కార్మిక చట్టాలు, శ్రమకు తగ్గ వేతనాలు అమలు కావడం లేదు. ఓ సంస్థ అంచనా ప్రకారం మన దేశంలో 1.1 కోట్ల మంది ఆధునిక బానిసత్వంలో మగ్గుతున్నట్టు తేలింది. వారిలో 83 శాతం మంది ఎస్సీ, ఎస్టీలే ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో ఇరాన్, దక్షిణ కొరియా, ఉత్తర కొరియా, భారత్‌లో మాత్రమే ఈ ఆధునిక బానిసత్వాన్ని రూపుమాపేందుకు సరైన ప్రణాళికలు లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతున్నది.

# ప్రజాస్వామ్య భారతానికి అండ మన రాజ్యాంగం



"రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం మాత్రమే కాదు, ఇది జీవన వాహనం. దాని ఆత్మ నిత్యం యుగస్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అన్న అంబేద్కర్ మాటలు చెరగని సత్యాలు. మన రాజ్యాంగ నిర్మాతలు వ్యక్తి ఆధారిత వికాసాన్ని ఆశిస్తూ దేశానికి ఆచరణీయ పాలనా నమూనాను రూపొందించారు. గత ఏడున్నర దశాబ్దాలుగా దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్న రాజ్యాంగ అమలును పరిశీలిస్తే దీని నిర్మాతల దార్శనికత దేశ ప్రజలకు తెలుస్తుంది.

12 భాగాలు, 395 అధికరణలు, దేశకాలానుగుణంగా కొత్త విషయాల్ని జోడించిన 106 సవరణలతో కూడిన రాజ్యాంగం సుమారు ఏడున్నర దశాబ్దాలుగా భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లేందుకు ప్రధాన భూమికను వహిస్తోంది. స్వాతంత్ర్యోద్యమ ఫలితంగా సాధించిన స్వయం పాలనలోంచి, స్వేచ్ఛావాయువుల్లోంచి ప్రజలే మన రాజ్యాంగాన్ని రాసుకున్నారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన మన రాజ్యాంగం పురాతన భారతీయ సంప్రదాయాల మీద నిర్మితమైనది. నాలుగు వేల సంవత్సరాల చరిత్రలో ఈ దేశ ప్రజల అనుభవాలు రాజ్యాంగంలో నిక్షేపితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఆధునిక రాజ్యాంగాలు చాలా విఫలమయ్యాయి. కాని భారత రాజ్యాంగం అలా కాకుండా నిలిచి వెలుగుతున్నది. ప్రతి భారతీయ పౌరుడూ కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా స్వేచ్ఛగా తన భావాలను, అభిప్రాయాలను వెల్లడించగలుగుతున్నారంటే అది భారత రాజ్యాంగం సాధించిన గొప్ప విజయమనే చెప్పాలి. అధికరణ 19(1)ఎ భారతీయ పౌరుల్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెర్సస్ రాజ్ నారాయణ్‌కి సంబంధించిన కేసులో ప్రతి భారతీయ పౌరుడూ సమాచారాన్ని స్వీకరించడంతో పాటు వ్యాప్తి చేసే హక్కును కలిగివున్నాడని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. భిన్నత్వంలో ఏకత్వం, లౌకికవాదం, మత సహనం, అందరికీ సమాన అవకాశాలు, అట్టడుగు వర్గాల కోసం ప్రత్యేక చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు భారత రాజ్యాంగం ప్రసాదించింది. రాజ్యాంగ రచనలో కార్యదక్షత వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించారు. సమ ప్రజాస్వామ్య పద్ధతుల్ని రాజ్యాంగ పరిషత్తు తీసుకొచ్చింది. వ్యత్యాసం లేని ప్రజాస్వామ్యాన్ని తీర్మానించింది. పరిపూర్ణ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ రచయితలు పునాదులు వేశారు.


ప్రజల ఆర్థిక, సాంఘిక జీవితంలో విప్లవాత్మక మార్పులను రక్తపాతం లేకుండా తీసుకొచ్చే ప్రక్రియే ప్రజాస్వామ్యం అని ఈ సందర్భంలోనే డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యాలు రక్తమాంసాల పాత్ర పోషిస్తాయని వివరించారు. కులం ద్వారా వచ్చిన వెనుకబాటుతనంతో ఉత్పత్తి కులాలు అణచివేతకు గురయ్యాయని, వీటిని అధిగమించాలంటే ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థే దివ్యఔషధమనీ ఆయన అన్నారు. ఎటువంటి వాదప్రతివాదాలూ లేకుండానే పరిషత్ దీనిని ఆమోదించింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల ప్రజల మధ్య ఐక్యతను సాధించేందుకు వివిధ సంక్షేమ విధానాలు రూపొందాయి. సహృదయ భావజాలాన్ని పెంపొందించే నిర్ణయాలు కూడా జరిగాయి. రాజ్యాంగ రచనాసంఘం అధ్యక్షునిగా డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రజాస్వామ్య మూలాలు భారతీయుల వారసత్వ సంపద అన్నారు. జె.ఎస్.మిల్, హెరాల్డ్ లాస్కీ, మెకావర్ చెప్పిన పాశ్చాత్య ప్రజాస్వామ్యం భారతదేశానికి సరిపడదని అంబేద్కర్ పేర్కొన్నారు. భారతదేశ సామాజిక చట్రం అందుకు భిన్నంగా ఉందన్నారు.

వివిధ కులాలుగా, మతాలుగా, వర్గాలుగా, ప్రాంతాలుగా, భాషలుగా, సంస్కృతులుగా విభజన చెందిన ఈ సమాజం, 'ఏకతా' భావనకు చేరుకోవడానికి అవసరమైన మానసిక పరివర్తనను పెంపొందించే రాజకీయవ్యవస్థ అవసరాన్ని రాజ్యాంగ పరిషత్ తెరమీదికి తీసుకొచ్చింది. ప్రజల మనోభావాలకు అనుగుణంగా మార్పులు, చేర్పులకు అవకాశం వుండాలని సభ్యులు కోరుకున్నారు. ఇది సమాజ ఆశయాలను, ఆకాంక్షలను ప్రతిబింబించేదిగా ఉండాలి. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు నిర్లక్ష్యానికి గురికాకూడదు. దీనిని విస్మరించి పాలకులు స్వప్రయోజనాల కోసమే పనిచేస్తే, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కుంటుబడుతుంది. ఇక్కడే ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయి. అందుకే రచనాసంఘం ప్రజాస్వామ్యమంటే కేవలం ప్రభుత్వ ఏర్పాటు ఒకటే కాదని వివరణ ఇచ్చింది. ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగినప్పుడే ఓటుహక్కు విలువ తెలుస్తుందని రాజ్యాంగ పరిషత్తు భావించింది. రాజకీయపార్టీల లక్ష్యాలు, వారి కార్యాచరణను ప్రజలు అంచనా వేయగలగాలనేది వారి ఉద్దేశం. అప్పుడే పారదర్శకంగా ఓటుహక్కు వినియోగించుకోగలుగుతారన్నారు. రాజ్యం కులం మతవ్యవస్థల ఉనికి, స్వరూపస్వభావాలు మనిషిని ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకున్నప్పుడే సంపూర్ణ ప్రజాస్వామ్యం మనగలుగుతుందని రచనా సంఘం పేర్కొంది. అందుకే "ఒకవ్యక్తి ఒకే ఓటు, ఒక ఓటు ఒకే విలువ" అనే సూత్రానికి అవిశ్రాంతంగా కృషి జరిగింది. ఇది ఆచరణలోకి వచ్చే వరకు డాక్టర్ అంబేద్కర్ చాలా కృషి చేశారు. రచనా సంఘం మూడు రకాల ప్రజాస్వామ్యం గురించి చర్చించింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సిద్ధాంత ప్రాతిపదికగా కలిగిన జీవనవిధానం సామాజిక ప్రజాస్వామ్యం. ప్రజల మధ్య ధనిక, పేద వ్యత్యాసాలు తగ్గిపోయి సామాజిక సహజీవనానికి బాటలు వేసేది ఆర్థిక ప్రజాస్వామ్యం. పెట్టుబడిదారీ ఆర్థిక విధానం కొన్ని సందర్భాల్లో ప్రజాస్వామ్య లక్ష్యాలకు అడ్డంకిగా నిలుస్తుందన్నారు. ఈ విధానంలో వ్యక్తి స్వేచ్ఛ, ఇతర హక్కులకు సైతం రక్షణ కొరవడుతుంది. అందుకే శ్రేయోరాజ్యాన్ని ప్రతిపాదించారు. రాజ్యాంగంలో సంక్షేమ రాజ్యస్థాపనకు తగిన ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగం ద్వారా బలహీనవర్గాలు జీవనోపాధి పొందే విధంగా వీటిని రూపొందించారు. సామాజిక వనరుల మీద యాజమాన్య నియంత్రణ ప్రజలకే వుండాలని పరిషత్ ఆకాంక్షించింది. సంపద, ఉత్పత్తికారకాలు ఏ కొద్దిమంది చేతుల్లోనో కేంద్రీకృతం కాకూడదని, బలహీనవర్గాల విద్య, ఉపాధి ఆర్థిక విషయాలను రాజ్యమే పరిరక్షించాలని ఆశించారు. ఆదేశిక సూత్రాల అమలు ద్వారా ఆదర్శ ప్రజాస్వామ్యాన్ని నిర్మించవచ్చుని, ఇటువంటి కార్యాచరణ సాధ్యం కావాలంటే ప్రభుత్వమే ఈ బాధ్యత వహించాలనేది రచనా సంఘం తరుపున అంబేద్కర్ సూచించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పనితీరు బాగుంటేనే అది వర్ధిల్లుతుంది. దీనికి ప్రధానంగా రెండు విషయాలు మూలస్తంభాలుగా నిలవాలి. ఒకటి సమర్థవంతమైన పాత్రపోషించగల ప్రతిపక్షం, రెండు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోగల పరిస్థితులు. ఇవి ఉన్నప్పుడే అణగారిన ప్రజానీకం విముక్తి సుసాధ్యమవుతుంది.

ప్రజాస్వామ్యం అంతరించిపోతే ప్రజల ఆకాంక్షలు నీరుగారిపోతాయన్నది రచనా సంఘం హెచ్చరిక. రాజకీయ పార్టీల బాధ్యతాయుతమైన పాలనతోనే రాజ్యాంగం మనగలుగుతుంది. ఈ సందర్భంలోనే దేశీయ రాజనీతి సిద్ధాంతకర్తలు నాడు రాజ్యాంగాన్ని కొనియాడారు. సమైక్య జీవన వేదంగా ఈ ముసాయిదా సాక్షాత్కరిస్తుందన్నారు. అంఖండ భారతాన్ని నిర్మించి పటిష్టపరిచిన రాజ్యాంగం ఆమోదం పొందిన రోజుని ఉత్సవంగా జరుపుకుందాం.

## రామాయణంలో స్త్రీ పాత్రల ఔచిత్యం

భక్తి



రామాయణ, భారత, భాగవతాలు భారతీయులకు పవిత్ర గ్రంథాలు. భారత సాహిత్యానికే అవి పట్టుకొమ్మలు. భారతీయ జీవన విధానానికి దర్పణాలు. మానవ జీవన విధాన రూపకల్పనకు చక్కగా ఉపకరించే సమున్నత సాధనాలు. ఆదర్శ మానవ జీవితానికి దారిచూపే కరదీపిక రామాయణం. మూడు కుటుంబ జీవితాలను మన ముందుంచి, ఏది ఉత్తమ జీవితమో చెప్తూ, కుటుంబ బాంధవ్యాలను ఉదాహరణగా నిర్వచించి, ఎవరితో ఎలా మసలుకోవాలో సున్నితంగా సూచించే కావ్యం ఇది. అందుకే రామాయణానికి వైశిష్ట్యం కల్పించి, ఆరాధించారు. వాల్మీకి రామాయణాన్ని ఆధారంగా చేసుకొని, ప్రాంతీయ భాషల్లో పలు రామాయణాలు వెలువడ్డాయి. తెలుగులో తొలి రామాయణం 'భాస్కర రామాయణం'. ద్విపదగా, చంపూ పద్ధతిలో రూపొందిన మొదటి రామాయణం. అది జానపద ప్రభావం లేక ఇంచుమించు మూల రామాయణ కథ ఆధారంగానే సాగింది. రామాయణాన్ని సాహిత్య చరిత్రలో కుటుంబ, సామాజిక ఆదర్శాల ద్వారా జీవితంలో విస్తృతమైన దృక్పథాన్ని ప్రవేశపెట్టిన మొదటి రచనలలో ఒకటిగా చెప్పవచ్చు. స్త్రీ పాత్రల గురించిన నిర్దిష్టమైన అధ్యయనంతో గుర్తించబడిన విలువలు లేదా ఆదర్శాలు ఏవీ చెప్పకుండా వదలలేదని చెప్పవచ్చు. మానవ ఆలోచనల భావోద్వేగం, ఉనికి సంపూర్ణతను ప్రదర్శిస్తుంది. భారతదేశమే కాకుండా ప్రపంచంపై దాని ప్రభావాన్ని విస్తృతం చేస్తుంది. రామాయణమంతా సీత పాత్ర విస్తరిస్తుంది. 'సీతాయః చరిత మహత్' అనే వ్యక్తీకరణ దీనికి నిదర్శనం. కథాంశం మార్చడానికి (మంథర)బీ కథాంశ మలుపు (కౌసల్య, సుమిత్ర, కైకేయి)బీ అనుబంధించడం (శబరి, అహల్య)బీ ఏకపక్ష పాత్ర (ఊర్మిళ)బీ ఇలా మనకు ఎన్నో స్త్రీ పాత్రలు నిజ జీవితపు సారూప్యతను కనిపింపజేస్తాయి. స్త్రీ పాత్రల ఔచిత్యం: భాస్కర రామాయణంలో మొదట అహల్య వృత్తాంతంలో ప్రత్యేకత కనిపిస్తుంది. ఇంద్రుడు అహల్యను మోసగించి గౌతముడు లేని సమయాన కోరి వస్తాడు. తన కూతతో పొద్దు పొడిచిన సంకేతం ఇచ్చాడు. గౌతముడు అనుష్టానాలు నిర్వర్తించుకోవడానికి వెళ్తాడు. ఆ సమయం చూసుకొని ఇంద్రుడు ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. దివ్య దృష్టి కలిగిన గౌతముడు అన్ని తెలుసుకోవచ్చు కానీ, 'బుద్ధారెడ్డి' సామాన్య మానవుడి కల్పనలు కోడికూతతో తెల్లవారిందని భ్రమపడే విధంగా చిత్రించాడు. తిరిగివచ్చిన గౌతముడు అహల్యను శపిస్తాడు. రంగనాథ రామాయణంలో 'పడతి పాషాణమై పడి యుండు నీవు' అని శపించినట్లు ఉన్నది. మంథర': ఈ పాత్రను బుద్ధారెడ్డి రాముడు చిన్నప్పుడు తన కాలు విరిచినందుకు ప్రతీకారం తీర్చుకునే స్వభావం కలదిగా చిత్రిస్తాడు. యజ్ఞదత్తుడు మరణించినప్పుడు అతని తండ్రితో పాటు తల్లికూడా ఎంతగానో విలపించిందని చెప్పడంలో ఆ పాత్రలో మాతృహృదయాన్ని వ్యక్తపరిచాడు. ఊర్మిళ: రంగనాథ రామాయణంలో ఊర్మిళాదేవి నిద్ర ఘట్టాన్ని వివరిస్తాడు. అరణ్యవాసానికి వెళ్లిన తన భర్త (రాముని వెంట లక్ష్మణుడు) వెళ్లినప్పుడు, లక్ష్మణ కర్తవ్య నిర్వహణ కోసం నిద్రాదేవి తనను ఆవహించడం, లక్ష్మణుడు తిరిగి రాగానే, నిద్రాదేవి వెళ్లిపోవడం దీనిలో చెప్పబడింది. సీత: సీతాదేవిని హిందూ మతంలోనే విశ్వాసాల ప్రతీకగా చూపబడింది. విష్ణువు అవతారమైన శ్రీరాముని ధర్మపత్ని హిందూ సమాజంలో స్త్రీ ప్రవర్తనకు, ఆలోచనకు సీతా చరిత్ర మార్గదర్శకంగా నిలిచిపోయింది. సకల గుణాలు కలిగిన సాధ్విగా, భారతీయులకు నిత్యం ఆరాధించే సుగుణాల రాశిగా పేరొందింది. రామాయణ కథంతా సీతే ప్రధాన పాత్ర వహించింది.

# హెచ్-1బీ వీసాలపై ఆధార పడం.. తేల్చేసిన హెచ్‌సీఎల్ టెక్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** హెచ్-1బీ వీసా పై ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో భారత ఐటీ కంపెనీలకు హెచ్-1బీ వీసాల జారీపై ప్రభావం పడుతుందని తెలుస్తోంది. దీనిపై హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ రామచంద్రన్ సుందరరాజన్ స్పందిస్తూ.. తమ సంస్థ హెచ్-1బీ వీసాలపై ఆధారపడి పని చేయబోదని సోమవారం మీడియాకు చెప్పారు. ట్రంప్ హయాంలో ఐటీ బిజినెస్ మీద ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.'అమెరికాలో పని చేస్తున్న మా ఉద్యోగుల్లో దాదాపు 80శాతం స్థానికులే. ఐటీ పరిశ్రమలో హెచ్1 బీ వీసాపై మా కంపెనీ ఆధారపడటం తక్కువ. ఇది ఇప్పుడు కొత్తేమీ కాదు. నాలుగేండ్ల క్రితం ఇదే పరిస్థితి ఎదురైంది. మేం ఉద్యోగుల నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇస్తూ స్వావలంభన సాధించాం'అని రామచంద్రన్ సుందర రాజన్ చెప్పారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ చేస్తున్న హెచ్-1బీ వీసాల సంఖ్య దీన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ అయ్యే హెచ్-1బీ వీసా ం 500-1000 మధ్యే ఉంటాయన్నారు. సోమవారం ప్రకటించిన మూడో త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ రూ.4,591కోట్ల నికర లాభం గడించింది.




# త్వరలో 10 రూపాయల రీఛార్జ్.. ట్రాయ్ కొత్త రూల్ మేరకు..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలో 2+ సేవలను ఉపయోగించే వినియోగదారుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఈ వినియోగదారుల సంఖ్య దేశవ్యాప్తంగా 150 మిలియన్లను అధిగమించింది. అయితే ఈ వినియోగదారులకు తరచూ ఎదురయ్యే సమస్య అనవసరమైన డేటా చార్జీల కారణంగా అధిక ఖర్చులతో కూడిన రీఛార్జ్ ప్లాన్లను చేసుకోవడం. ఈ విషయంపై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు 2 వినియోగదారులకు మాత్రమే అవసరమైన సేవల కోసం తక్కువ ధరలకే ప్లాన్స్ అందించడమే లక్ష్యం.

ఇటీవల 2 వినియోగదారుల కోసం కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. ఈ మార్పులు ఆపరేటర్ల ద్వారా సరసమైన రీఛార్జ్ ప్లాన్లను ప్రారంభించడం కోసం అవసరమైన శాశ్వత మార్పులను అందిస్తాయి. ప్రస్తుతం ముఖ్యంగా వాయిస్ కాల్స్, %బామీ% సేవలపై ఆధారపడే వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ రీచార్జ్ వినియోగంలో అధిక ధరలను చెల్లించాల్సి వస్తుంది. ఈ వినియోగదారులు తరచూ 3 లేదా 4 డేటా అవసరం లేకున్నా కూడా ఆర్థికంగా ఎక్కువ ధర ప్లాన్లను కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీంతో ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 24, 2024న ఈ కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది.

**రూ. 10 రీఛార్జ్ ప్లాన్ కూడా..**

ఈ క్రమంలో టెలికాం ఆపరేటర్లు వీరి కోసం కొత్త ప్లాన్లలను అమలు చేయాలని టెలికాం సంస్థలను ట్రాయ్ ఆదేశించింది. కానీ ఆయా సంస్థలు ఇంకా ఈ మార్పులను అమలు చేయలేదు. ఈ క్రమంలో జనవరి చివరి వారం నుంచి ఈ మార్పులు అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. చేసిన మార్పులలో ముఖ్యమైనదేంటంటే 2%+% వినియోగదారులకు రూ. 10 నుంచి ప్రారంభమయ్యే రీఛార్జ్ ప్లాన్లను అందించాలి. దీంతో టెలికాం ఆపరేటర్లు తమ సొంత నిర్ణయం ప్రకారం టాప్ అప్ వోచర్‌లను జారీ చేయాలి. వాటి ధర వినియోగదారులకు అనుకూలంగా ఉండాలి. ఆన్‌లైన్ వృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ రీఛార్జ్ సిస్టమ్‌ను తొలగించాలని నిర్ణయించింది. దీంతో వినియోగదారులు రీఛార్జ్ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసుకోవచ్చు.

**365 రోజుల చెల్లుబాటుతో స్పెషల్ వోచర్**

ఇప్పటికే ఉన్న స్పెషల్ టారిఫ్ వోచర్ లో మరో కీలకమైన మార్పు జరిగింది. మునుపటి 90 రోజుల చెల్లుబాటును ఇప్పుడు 365 రోజులకు పొడిగించింది. దీని ద్వారా వినియోగదారులు ఒక సంవత్సరపాటు అంగీకరించే ప్లాన్‌ను ఉపయోగించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక కేటాయించిన సేవలు అవసరమయ్యే వినియోగదారుల కోసం ఉద్దేశించినది. అలాగే ఈ మార్పు 2%+ వినియోగదారులకు ప్రత్యేకంగా ఉంటుంది. డేటా కోసం చెల్లించే అవసరం లేకుండా కేవలం వాయిస్, సేవలను అందించడానికి మాత్రమే ఉద్దేశించబడింది. మార్గదర్శకాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ టెలికాం కంపెనీలు ఈ మార్పులను అమలు చేయడానికి కొన్ని వారాలు పట్టే అవకాశం ఉంది. 2025 జనవరి చివరి నాటికి ఈ సరసమైన రీఛార్జ్ ప్లాన్లు మార్కెట్లోకి రానున్నాయి.

# అదిరిపోయే ఆఫర్.. 5 వేలకే స్మార్ట్ టీవీ..

**న్యూఢిల్లీ-నవభూమి:** రిపబ్లిక్ డే సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్లు ప్రకటిస్తోంది. జనవరి 13 నుండి జనవరి 19 వరకు స్మార్ట్ టీవీలు, స్మార్ట్‌ఫోన్‌లతో సహా అనేక ఎలక్ట్రానిక్స్‌పై భారీ తగ్గింపులను అందిస్తోంది. డిస్కౌంట్‌లతో పాటు ఎలక్ట్రానిక్ కొనుగోళ్లపై 10 శాతం వరకు తగ్గింపులను పొందవచ్చు. స్మార్ట్ టీవీలు రూ. 5,999 నుండి ప్రారంభమవుతున్నాయి. థామ్సన్, బ్లూపంక్ట్ వంటి బ్రాండ్‌లు 24-అంగుళాలలో రూ. 5,999కే అందుబాటులోకి వచ్చాయి. వాస్తవానికి 24-అంగుళాలలో ఉన్న ఆ బ్రాండ్ స్మార్ట్ టీవీలు రూ. 6,499కు ప్రారంభించబడ్డాయి, అయితే రిపబ్లిక్ సేల్ సందర్భంగా రూ. 500 తగ్గించి రూ. 5,999కు అందుబాటులో ఉంచారు.

# పరిశ్రమకు ప్రోత్సాహకాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

**హైదరాబాద్-నవభూమి :** పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నది. రూ.4,236 కోట్లకుగాను కేవలం రూ.1,000 కోట్లనే ఇచ్చింది. ఇన్నాళ్లూ నూతన ఎంఎస్‌ఎంఈ విధానం, కొత్త పారిశ్రామిక విధానం పేరుతో తాత్సారం చేసిన రేవంత్ సర్కార్.. తాజాగా రూ.1,000 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పరిశ్రమ వర్గాలు పెదవి విరుస్తున్నాయి.



# ఇన్వెస్టర్లకు స్ట్రోక్ తెప్పించిన స్టాక్ మార్కెట్లు.. రూ.24.69 లక్షల కోట్ల సంపద ఆవిరి!

**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలు.. మదుపరులకు స్ట్రోక్ తెప్పిస్తున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మరో 1,000 పాయింట్లకుపైగా పడిపోయింది. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులు.. ఈక్విటీ మార్కెట్లను గట్టిగానే కుదిపేస్తున్నాయి మరి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 1,048.90 పాయింట్లు లేదా 1.36 శాతం దిగజారి 77వేల మార్కుకు దిగువన 76,330.01 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,129.19 పాయింట్లు కోల్పోవడం గమనార్హం. 508 స్టాక్స్ 52 వారాల కనిష్ఠాన్ని తాకడం గమనించదగ్గ అంశం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 345.55 పాయింట్లు లేదా 1.47 శాతం క్షీణించి 23,085.95 వద్ద ముగిసింది.

# ఆటో ఎక్స్‌పో 2025పై భారీగా అంచనాలు.. ప్రదర్శనకు టాప్ మోడల్ కార్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో - 2025 పై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ప్రపంచ, భారతీయ కార్ల తయారీదారులు కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే అనేక బ్రాండ్‌లు తమ లాంచ్‌లను గురించి ప్రకటించాయి. కియా, మహీంద్రా, హ్యుందాయ్ కంపెనీలు ఆటో ఎక్స్‌పో %-% 2025లో మొదటిసారిగా తమ ఉత్పత్తుల్లో కొన్నింటిని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నాయి. జనవరి 17 నుంచి 22వ తేదీ వరకు ఈ ఆటో ఎక్స్‌పో జరగనుంది.మహీంద్రా కంపెనీ ఇటీవల ప్రకటించిన ఈవీ ఎస్‌యూవీ కూపే ఎక్స్ఈవీ 9ఈ మోడల్‌ను కూడా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించనున్నారు. ఇప్పటికే మహీంద్రా కంపెనీ ఈ మోడల్‌కు సంబంధించిన బుకింగ్, డెలివరీ టైమ్‌లైన్‌లతోపాటు దాని టాప్-స్పెక్ వేరియంట్ ధరలను ప్రకటించింది. ఈ ధరలు రూ.21.90 లక్షల నుంచి రూ.30.50 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటాయి. ఢిల్లీ, ముంబై, పుణె లాంటి ఫేజ్ 1 నగరాల్లో టెస్ట్ డ్రైవ్‌లను త్వరలో ప్రారంభిస్తారు.కియా కంపెనీకి సంబంధించిన కియా సిరోస్ కారు ఆటో ఎక్స్‌పో 2025లో ప్రదర్శనకు రానుంది. డిజైన్, ఫీచర్ లోడెడ్ క్యాబిన్ కియా సిరోస్ ప్రత్యేకతగా నిలువనుంది. ఈ ప్రీమియం సబ్‌కాంపాక్ట్ ఎస్‌యూవీ కోసం ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అయితే ధరలను 2025 ఫిబ్రవరి 1న ప్రకటిస్తారు. సిరోస్ కారు ముందు, వెనుక వెంటిలేటెడ్ సీట్లు, డ్యూయల్ 12.3 అంగుళాల స్క్రీన్ సెటప్, అధునాతన డ్రైవర్ సహాయ వ్యవస్థలతోపాటు పీఎస్ 1 లీటర్ టర్బో-పెట్రోల్, 116 పీఎస్ 1.5 లీటర్ డీజిల్‌తో సహా రెండు ఇంజిన్ ఎంపికలతో అందిస్తున్నారు.ఆటో ఎక్స్‌పో 2025లో ఎలక్ట్రిక్ వాహనాల సందడి హైలైట్‌గా నిలిచేలా ఉంది. జనవరి 17 నుంచి 22 వరకు జరిగే ఈ వేడుకలో ప్రతి కంపెనీ తమ బ్రాండ్ కొత్త ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేయడానికి ఉత్సాహంగా ఉన్నాయి. అలాంటి వాటిలో హ్యుందాయ్ కూడా ఒకటి. తన తొలి మాస్ కారు క్రెటా ఎలక్ట్రిక్‌ను ఆటో ఎక్స్‌పో 2025లో ప్రదర్శించనుంది. క్రెటా ఎలక్ట్రిక్‌తోపాటు హ్యుందాయ్ తన గ్లోబల్ పోర్ట్‌ఫోలియో నుండి స్టారియా అయోనిక్ 9 ఎలక్ట్రిక్‌లను కూడా ప్రదర్శించనుంది.

# ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు.. ధర ఎంత తగ్గిందంటే..!



**న్యూఢిల్లీ-నవభూమి:** రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ నిర్వహిస్తున్న తన మాన్యుమెంటల్ సేల్‌లో ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు అందిస్తోంది. దాంతో వినయోగదారులు ఈ సేల్‌లో ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు పొందే అవకాశం ఉంది. 'ఐఫోన్ 16' 128 మోడల్ ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ యాప్, వెబ్‌సైట్‌లో రూ.67,999కి అందుబాటులో ఉంది. అయితే ఈ ఆఫర ఫ్లిప్‌కార్ట్ ప్లస్, ప్రీమియం సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. నాన్-మెంబర్స్‌కు అయితే ఈ ఐఫోన్ రూ.69,999కు లభిస్తుంది.ఈ ఐఫోన్‌పై ఫ్లిప్‌కార్ట్ డిస్కౌంట్ ఆఫర్‌తోపాటు ఎంపిక చేసిన బ్యాంక్ డిస్కౌంట్లు కూడా పొందవచ్చు. బ్యాంక్ డిస్కౌంట్‌లు కలుపుకుని రూ.64,499కే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవ చ్చు. ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్‌లతో రూ.3,500 వరకు అదనపు తగ్గింపును పొందొచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్/ప్రీమియం సభ్యులు అయితే ఐఫోన్ 16 బేస్ మోడల్ రూ.64,499కే వస్తుంది. నాన్-మెంబర్స్ ఈ ఫోన్‌ను రూ.66,499కి పొందవచ్చు.

**ఫోన్ ప్రత్యేకతలు**

ఈ ఐఫోన్‌లో 6.1 అంగుళాల స్క్రీన్ ఉంటుంది. అదేవిధంగా 2556 1179 పిక్సెల్స్ రిజల్యూషన్‌ను కలిగి ఉంది. డెన్సిటీ విషయానికొస్తే 460 పిక్సెల్. వాటర్, స్ప్లాషెస్, డస్ట్ ప్రొటెక్షన్‌తో ఈ ఐఫోన్ రేటింగ్‌తో వస్తుంది. ఫొటోలు తీసేందుకు, వీడియోలను రికార్డ్ చేసేందుకు ఈ ఫోన్ త్వరిత కెమెరా యాక్సెస్‌ను అందిస్తుంది. 48 ఫ్యూజన్ కెమెరా ఉంది. ఇందులో 2 టెలిఫోటో లెన్స్, 12 అల్ట్రా-వైడ్ కెమెరా ఉన్నాయి. ఇది సెల్ఫీల కోసం౯/1.9 ఎపర్చర్‌తో 12 ట్రూడెప్త్ ఫ్రంట్ కెమెరా కూడా ఉంది.వీటితోపాటు ఈ ఫోన్‌లో ఆడియో మిక్స్ వంటి కొత్త ఆడియో ఎడిటింగ్ టూల్స్, ఫోన్ ఫొటో, వీడియో క్యాప్చర్ సపోర్ట్?, క్యాప్చర్ తర్వాత ఆడియో ఎడిటింగ్ టూల్స్ కూడా ఉన్నాయి. ఈ ఫోన్ మెషిన్ లెర్నింగ్ ద్వారా నాయిస్‌ను తగ్గించగలదు. ఇది బ్యాక్?గ్రౌండ్ నాయిస్‌ను తగ్గిస్తుంది. వీడియోగ్రఫీకి ఇది ఒక గ్రేట్ ఆప్షన్. 18 బయోనిక్ చిప్ ఆధారితమైన ఈ ఐఫోన్ పనితీరును మెరుగుపరచడానికి యాపిల్ ఇంటెలిజన్స్ సెకండ్ జనరేషన్ 3-నానోమీటర్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.

**యాపిల్ ఇంటెలిజెన్స్**

ఐఓఎస్ 18 పై నడుస్తున్న ఈ ఐఫోన్ 16 యాపిల్ ఇంటెలిజెన్స్‌ను కూడా కలిగి ఉంది. ఇది ఫ్రీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో లభించే అధునాతన ఫీచర్ల సూట్. యాపిల్ ఇంటెలిజెన్స్ %ఱూా% 18కి రైటింగ్ టూల్స్ తీసుకువస్తోంది. ఇవి వినియోగదారులు మెయిల్, నోట్స్, పేజెస్‌తోపాటు థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌ల వంటి యాప్‌లలో టెక్ట్స్‌ను రీరైట్ చేసేందుకు, ప్రూఫ్‌రీడ్ చేసేందుకు ఉపయోగపడతాయి. అంతేగాక నోట్స్, ఫోన్ యాప్స్‌లో యూజర్లు ఆడియోను కూడా రికార్డ్, ట్రాన్స్?క్రైబ్ లాంటివి చేయొచ్చు.

## ఐటీ రిటర్న్స్ దాఖలుకు నేడే ఆఖరు..

# గడువు దాటితే ఏమవుతుందంటే..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇన్‌కం టాక్స్ రిటర్న్స్ దాఖలు చేసేందుకు ఇవాళే ఆఖరు తేది. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లేట్, రివైజ్డ్ ఐటీ రిటర్న్స్‌ను జనవరి 15వ తేదీ లోగా దాఖలు చేయాల్సి ఉంది. ఇవాళే గడువు ముగుస్తున్నందున ఎలాంటి జరిమానాలు పడకూడదంటే వెంటనే ట్యాక్స్ పేయర్స్ తమ ఐటీ రిటర్న్స్‌ను దాఖలు చేయాలి. ఒకవేళ ఇవాళ ఐటీ రిటర్న్స్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే టాక్స్ పేయర్స్ లీగల్ నోటీసులు, జరిమానాలు, ఇతర తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 31 లోగా ఒరిజినల్ ఐటీఆర్ ఫైల్ దాఖలు చేసిన వాళ్లు మాత్రమే రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఒరిజినల్ ఐటీఆర్‌లో సవరణలు, అప్డేట్స్ ఉంటే రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేస్తారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయకపోతేఅదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 31 లోగా ఐటీ రిటర్న్ దాఖలు చేయలేకపోయిన వారు డిసెంబర్ 2024 వరకు బీ లేటెడ్ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ బీ లేటెడ్ రిటర్న్ కోసం ఆదాయం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ.1000, ఆదాయం రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ.5000 ఆలస్య రుసుము చెల్లించాలి.అంతేగాక సెక్షన్ 234 ప్రకారం 2024 జూలై 31 నుంచి ఔట్‌స్టాండింగ్ టాక్స్‌పై నెలకు 1 శాతం చొప్పున వడ్డీ వేస్తారు. బీ లేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయడంలో కూడా విఫలమైతే టాక్స్ పేయర్లకు ఇన్‌కం టాక్స్ డిపార్టుమెంట్ నోటీసులు పంపుతుంది. అదనంగా జరిమానాలు కూడా విధిస్తుంది.

# ఖమ్మంలో కొత్త షోరూమ్ ప్రారంభించటం ద్వారా తెంగాణలో తమ కార్యకలాపాను విస్తరించిన ప్యూర్ ఈవీ




**న్యూఢిల్లీ-నవభూమి:** తెంగాణ, 12 జనవరి 2024 - ఖమ్మం జిల్లా మధిరలో కొత్త షోరూమ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ సర్వీస్ సెంటర్ 2000 చదరపు అడుగు విస్తీర్ణంలో విస్తరించింది, బ్రాండ్ అధునాతన సాంకేతికతను, ఉన్నత శ్రేణి ఉత్పత్తును డెలివరీ చేయడాంకి విఁయోగదగణం ను అందిస్తుంది. ఈ క=త్త షోరూమ్ ప్యూర్ ఈవీ యొక్క పూర్తి - తృప్తి జాబితా ను ప్రదర్శిస్తుంది, పర్యావరణ అనుకూమైన , స్వచ్ఛమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా పరిష్కారా కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీరుస్తుంది . ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు సీఈఓ రోహిత్ వదేరా ఈ విస్తరణ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "ఆవిష్కరణ పర్యావరణ పరిరక్షణ పట్ల పూర్తి "బద్ధతతో నడిచే ప్యూర్ ఈవీ తెలంగాణలో" ఖమ్మంలో కొత్త షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల సంతోషం గ్రా ఉంది. ఈ విస్తరణ, ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికీ ఎక్ట్రిక్ మొబిలిటీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనా శ్రేణి సౌకర్యవంతంగా అన్వేషించవచ్చు" అన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల కొనసాగుతున్న "బద్ధతలో భాగంగా, ప్యూర్ ఈవీ ప్రస్తుతం రాబోయే 30 నెలల్లో 250 కొత్త డీర్‌షిప్‌ను జోడించానే లక్ష్యంతో కంపెనీ ఇటీవ ప్రతిష్టాత్మకమైన గ్రోత్ రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించింది. ఈ విస్తరణ దీర్ఘ-శ్రేణి ఎక్ట్రిక్ స్కూటర్లు, మోటర్ సైకిళ్ళు పెద్ద కాంట్రాక్టు కోసం పెరుగుతున్న డిమాండ్‌తో ప్యూర్ ఈవీ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 320 అవుట్‌లెట్‌కు' పెంచబతుంది.

## ఈవీలలో భారతదేశపు తాజా సంచలనం

# ఎంజి విండ్సర్‌కు 2025లో గ్రీన్ కార్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం




**ముంబై,నవభూమి:** భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్‌కు జనవరి 10,2025న న్యూఢిల్లీలో ఏరోసిటీలో జరిగిన ఇండియన్ కార్ ఆఫ్ ద ఇయర్ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన గ్రీన్ కార్ పురస్కరాం లభించిందని జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా గర్వంగా ప్రకటిస్తోంది. అవార్డ్ భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆటోమోటివ్ ప్రశంశగా భావించబడింది ఇండియన్ ఆటోమోటివ్ పరిశ్రమలో తరచుగా ' ఆస్కార్' గా సూచించబడింది. నిపుణులైన ఆటోమోటివ్ జర్నలిస్ట్ ల ప్యానల్ ద్వారా ఉత్తమమైన కొత్త కారుకి పురస్కారం అందచేయబడింది. విస్తృతమైన అంచనా ప్రక్రియ ధర, ఇంధన సామర్థ్యం, స్టైలింగ్, సౌకర్యం, భద్రత, పనితీరు, ఆచరణీయత, సాంకేతిక ఆవిష్కరణ, డబ్బుకి తగిన విలువ డ్రైవింగ్ పరిస్థితుల కోసం అనుకూలత వంటి అంశాలను పరిశీలించింది.ఈ విజయం గురించి మాట్లాడుతూ, రాజీవ్ ఛాబా, సిఇఓ ఎమరైటిస్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, ఇలా అన్నారు, "ఎంజి విండ్సర్ సరైన ధర ప్యాకేజింగ్ తో సరైన సమయంలో వచ్చిన సరైన ఉత్పత్తి. ఇది శ్రేణిలో ఖచ్చితంగా సంచలనం, ఈవీల గురించి వినియోగదారుల అభిప్రాయాలను పునర్నిర్వచించింది. విడుదలైన నాటి నుండి దీని శక్తివంతమైన సేల్స్ వేగం వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ఎంజి విండ్సర్ తమ పరిశీలనా సెట్స్ ప్రత్యేకించి చెల్లించిన డబ్బుకు అది అందించే విలువ యొక్క బాక్స్ లు అన్నింటిని టిక్ చేస్తోంది. ఎంజి విండ్సర్ మాకు ఎంతో ప్రత్యేకమైనది ఎందుకంటే బ్యాటరీ ఏజ్ ఏ సర్వీస్ గా జీవిత కాలం బ్యాటరీ వారంటీ వంటి కొత్త ప్రారంభాలు ద్వారా ఈవీల సేకరణతో ఉన్న అధిక వ్యయం గురించి అపోహలను ఇది పోగొట్టింది. ఈ అంశాలు ఎంజి విండ్సర్ గొప్ప 2025లో గ్రీన్ కార్ ఆఫ్ ద ఇయర్ గా ఉద్భవించడానికి సహాయపడింది. తమ అచంచలమైన మద్దతుకు కస్టమర్లను గౌరవప్రదమైన జ్యూరీకి మరియు ఈ విజయాన్ని సాధ్యం చేయడానికి నిరంతరంగా శ్రమించిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాలోని అందరికీ నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను."విలక్షణమైన బ్యాటరీ ఏజ్ ఏ సర్వీస్ కార్యక్రమం ద్వారా లభిస్తున్న ఎంజి విండ్సర్ విజయానికి ఇదే కీలకమైన అంశం తోడ్పడుతోంది. ఈ వినూత్నమైన యాజమాన్య మోడల్ బ్యాటరీ యొక్క గణనీయమైన ప్రారంభపు ఖర్చు లేకుండా కస్టమర్లకు ఈవీని సొంతం చేసుకునే సరళతను అందిస్తోంది. బదులుగా, వారు పే-ఏజ్-యుగో విధానం ఎంచుకోవచ్చు, బ్యాటరీ వాడకానికి మాత్రమే చెల్లించవచ్చు, సంప్రదాయబద్ధమైన వాహనంలో ఇంధనం నింపడాన్ని పోలి ఉంది. సరళమైన ఆప్షన్స్ మరియు కిరాయి ప్యాకేజీలు కూడా ఉపలబ్దం, ఇది తమ అవసరాల కోసం ఉత్తమంగా సరిపోయేది ఎంచుకోవడానికి కస్టమర్లకు అవకాశం ఇస్తోంది. బ్యాటరీ సహా పూర్తి ఎక్స్-షో రూం ధరకి వాహనం కొనుగోలు చేసే ఆప్షన్ కూడా లభిస్తోంది.గత ఏడాది అవార్డ్స్ లో జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వారి ఎంజి కామెట్ ఈవీ - ద స్మార్ట్ ఎలక్ట్రిక్ వాహనం ఇదే కాటగిరీలో 2024లో రన్నర్-అప్ అవార్డ్ స్వీకరించిన విజయం తరువాత ఈ విజయం లభించింది.జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా గణనీయమైన ఉత్పత్తి మైలురాయిని కూడా సాధించింది, కేవలం మూడు నెలల్లో 10,000 యూనిట్ల ఎంజి విండ్సర్ ను తయారు చేసింది. ఈ విజయం భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియువి కోసం కార్ బయ్యర్లలో ఉత్సాహం పెరగడాన్ని సూచిస్తోంది.

# రూపాయి.. మహాప్రభో

**ముంబై,నవభూమి:** డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ దారుణంగా క్షీణించింది. సోమవారం ఒక్కరోజే ఏకంగా 66 పైసలు దిగజారింది. దాదాపు గత రెండేండ్లలో ఈ స్థాయిలో ఎప్పుడూ పడిపోకపోవడం గమనార్హం. 2023 ఫిబ్రవరి 6న 68 పైసలు పతనమైంది. మళ్లీ ఇప్పుడే అంతటి నష్టం వాటిల్లింది. ఈ క్రమంలోనే మునుపెన్నడూ లేనివిధంగా ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపీ వాల్యూ 86.70 స్థాయికి చేరి ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. నిజానికి గతకొద్ది రోజులుగా డాలర్ ఎదుట ఏమాత్రం నిలదొక్కుకోలేకపోతున్న భారతీయ కరెన్సీ.. రోజుకింత క్షీణిస్తూ ఆల్‌టైమ్ కనిష్ఠాల్లోనే కదలాడుతున్నది. కాగా, అమెరికా మార్కెట్‌లో అంచనాల్ని మించి ఉద్యోగ వృద్ధి నమోదవడం.. డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్‌ను తెచ్చిపెట్టిందని ఫారెక్స్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలావుంటే రూపాయి విలువ పతనం.. ఎగుమతిదారులకు పరిమిత శ్రేణిలోనే ప్రయోజనాలను తెచ్చిపెడుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. దేశీయ ఎగుమతుల కంటే దిగుమతులే ఎక్కువగా ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం నెలకొనడం ఇందుకు కారణాలుగా వారు పేర్కొంటున్నారు. మరోవైపు రూపాయి నష్టం.. దేశ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనని, ద్రవ్యోల్బణం విజృంభణకు దారితీయవచ్చని కూడా వారు హెచ్చరిస్తున్నారు. రూపీ నష్టాలకు బ్రేక్ పడకపోతే సంక్షోభం ముప్పు ఖాయమన్న ఆందోళనల్నీ వెలిబుచ్చుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్
గురువారం
16 । జనవరి। 2025



## క్యాన్సర్ నుంచి బయటపడ్డాను.. వేల్స్ యువరాణి కేట్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కీలక ప్రకటన చేశారు. తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇన్స్టా వేదికగా పోస్టు పెట్టారు. ఇప్పుడు చాలా ఉపశమనంగా ఉందని, ఇక నుంచి పూర్తిగా కోలుకోవడం పైనే దృష్టిసారించినట్లు తెలిపారు. అయితే సాధారణ స్థితికి రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు విలియమ్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులను పరామర్శించారు. గతేడాది చికిత్స సమయంలో ఆసుపత్రి సిబ్బంది తనను చాలా బాగా చూసుకున్నట్లు కేట్ మిడిల్టన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.తాను క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ గతేడాది మార్చిలో ప్రకటించిన విషయం తెలిసిందే. అనారోగ్యం వల్ల జనవరిలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం అయినప్పటికీ ఆ తర్వాత నిర్వహించిన వైద్య పరీక్షల్లో తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. ఇక అప్పటి నుంచి ఆమె బయటి ప్రపంచానికి కనిపించలేదు పలు దశల వారీగా కీమోథెరపీ చేయించుకున్నారు.

## మెటాలో భారీగా ఉద్యోగాల కోత.. ట్రంప్ ప్రభావంతోనేనా?



**శాన్‌ఫ్రాన్సిస్కో-నవభూమి:** ప్రముఖ టెక్ దిగ్గజం మెటాలో భారీగా ఉద్యోగాలకు కోతలు పడనున్నాయి. పనితీరు ఆధారంగా ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధమైంది. తక్కువ పనితీరు కనబరుస్తున్న వారిని గుర్తించారని, వారి స్థానాలను కొత్త వారితో భర్తీ చేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. మొత్తం 3600 మందిని తొలగించనున్నట్లు తెలుస్తున్నది. మెటా నేతృత్వంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాఆప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఉన్న సంగతి తెలిసిందే. ఆయా సంస్థల్లో గతేడాది సెప్టెంబర్ నాటికి 72,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.ఉద్యోగాల కోతలపై మెటా చీఫ్ మార్క్ జుకర్‌బర్గ్ స్పందించారు. పనితీరు సామర్థ్యాన్ని పెంచే క్రమంలో తక్కువ పనితీరును కనబరుస్తున్నవారిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కంపెనీని బలోపేతం చేసేందుకు పని ఆధారంగా కోతలు విధిస్తున్నామని, వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. దీంతో మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మందిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.కాగా, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు. అంతకుముందే మెటాలో ఉద్యోగుల మార్పులు చేర్పులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ట్రంప్, జుకర్‌బర్గ్ మధ్య విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుచరులు దాడి చేయడంతో ఆయనను ఫేస్‌బుక్ నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే. 2023లో మళ్లీ ఆయన అకౌంట్‌ను పునరుద్ధరించారు. అయినప్పటికీ మెటా చీఫ్‌పై ట్రంప్ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందడంతో.. ఆయన యంత్రానికి అనుకూలంగా జుకర్ బర్గ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతవారం తన సోషల్ మీడియా వేదికల్లో ఫ్యాక్ట్ చెకింగ్ ఫీచర్‌ను తొలగించారు.

## ఫ్రెషర్లకు టీసీఎస్ బంపరాఫర్.. 40 వేల ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ-నవభూమి:**ఐటీ రంగంలోకి వెళ్లాలనుకొనేవారికి గుడ్‌న్యూస్. ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈ ఏడాది 40 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోవాలని యోచిస్తోంది. ఈ మేరకు టీసీఎస్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ అధికారి మిలింద్ లక్కడ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య 5 వేల తగ్గిందని.. అయినప్పటికీ కూడా ఫ్రెషర్లకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అయితే టీసీఎస్ ఉద్యోగం పొందాలంటే కేవలం కోడింగ్ నైపుణ్యాలు ఉంటే సరిపోవని.. అభ్యర్థులకు తగిన విద్యార్హతలు కూడా ఉండాలని మిలింద్ తెలిపారు. అలాగే అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలు పోవని చెప్పారు. ఏఐ వల్ల ఉద్యోగుల సామర్థ్యం మరింత మెరుగవుతుందని.. మానవ ఆలోచనా శక్తికి ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ కూడా తగ్గదని పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. టీసీఎస్ తమ కార్యాకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింతగా సమకూరుస్తోంది. ఇందుకోసమే ఏఐ సంబంధిత స్కిల్ ఉన్న అభ్యర్థులను %జు%0 నుంచి %జు%3 స్థాయిల్లో నియమించేందుకు ప్రాధాన్యం ఇస్తోంది. ఏఐ, కోడింగ్ నైపుణ్యాలు ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే త్వరలనే 40 వేల ఫ్రెషర్స్ ఉద్యోగాలకు సంబంధించి ప్రకటన జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.

## భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పిన మెటా..

**న్యూఢిల్లీ-నవభూమి:** 2024 ఎన్నికలకు సంబంధించి ఇటీవల మార్క్ జూకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలపై మెటా సంస్థ స్పందించింది. భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పింది. మెటా కంపెనీకి భారత్ ఎంతో ప్రాముఖ్యమైనదని పేర్కొంది. 024లో జరిగిన ఎన్నికల్లో భారత్‌తో సహా చాలా దేశాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఓడిపోయాయని ఇటీవల మెటా సీఈఓ మార్క్ జూకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై ఎక్స్ వేదికగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్.. జూకర్ బర్గ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా జూకర్‌బర్గ్‌కు సమన్లు జారీ చేసిందుకు సిద్ధమైంది. అయితే తాజాగా మెటా సంస్థ దీనిపై స్పందించింది. జూకర్‌బర్గ్ చేసిన పొరపాటుకు భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. జనవరి 10న జూకర్‌బర్గ్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నికల అంశం గురించి మాట్లాడారు. భారత్‌తో సహా అనే దేశాల్లో ఎన్నికలు జరగగా.. అన్నిచోట్ల అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఓడిపోయాయని అన్నారు. కరోనా వల్ల తీసుకొచ్చిన ఆర్థిక విధానాలు లేదా ద్రవ్యోల్బణం వల్లే ఈ ప్రభావం కనిపించిందని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. దీంతో జూకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. దీనిపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. భారత ప్రజలు ఎన్డీయే ప్రభుత్వంపై విశ్వాసంతో మూడోసారి గెలిపించారని.. జూకర్‌బర్గ్ తప్పుగా చెప్పారని కౌంటర్ వేశారు.
ఈ నేపథ్యంలోనే తాజాగా మెటా సంస్థ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివంత్ తుక్రాల్ స్పందించారు. జూకర్‌బర్గ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు కోరారు. "

# ట్రంప్.. చెత్త ట్రక్.. అధ్యక్ష ప్రమాణం..





**న్యూయార్కు-నవభూమి:** మరొక్క ఐదు రోజుల్లో అగ్ర రాజ్యం అమెరికా చరిత్రలో కొత్త శకం మొదలుకానుంది. ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి ఒక లెక్క తీరున పరిస్థితులు మారనున్నాయి. ఎందుకంటే.. ఈసారి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టేది డొనాల్డ్ ట్రంప్. స్థిరమైన అభిప్రాయాలు.. అంతే బలంగా వాటిని అమలు చేయగల సామర్థ్యం ట్రంప్ సొంతం. ఆయనే గనుక 2020-24 మధ్య అధ్యక్షుడిగా కొనసాగి ఉంటే ఇప్పటికన్నా ప్రపంచం భిన్నంగా ఉండేదని చెప్పొచ్చు. ఈ నెల 20న ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రమాణ స్వీకారానికి చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే దీనికి హాజరయ్యే ప్రముఖుల (వీఐపీ) జాబితా కూడా సిద్ధమైంది.ట్రంప్ ప్రచారంలో 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మెగా)'.. నినాదం హోరెత్తింది. బైడెన్ పాలనలో అమెరికా వెనుకబడిపోయిందని.. దేశాన్ని మళ్లీ ముందుకు తీసుకెళ్తానని ట్రంప్ ప్రచారంలో చెప్పారు. దీనికే మెగా అనే పేరు పెట్టారు. కాగా ప్రచారం సందర్భంగా ట్రంప్ మద్దతుదారులను బైడెన్ చెత్త అని అభివర్ణించారు. అమెరికాలో ద్వి పార్టీ వ్యవస్థ (రెండు పార్టీల వ్యవస్థ). అలాంటి దేశంలో దాదాపు సగం మందిని బైడెన్ చెత్తతో పోల్చినట్లయింది.

**పడిందని ఆమెను చంపేశాడు!**

ఓవైపు మెగా నినాదంతో వెళ్తున్న ట్రంప్ నకు బైడెన్ వ్యాఖ్యలు కలిసివచ్చాయి. వాటిని ట్రంప్ బాగా వాడుకొన్నారు. బైడెన్ చెత్త వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే విస్కాన్సిన్ ఎయిర్ పోర్టులో నారింజ రంగ్ సేఫ్టీ జాకెట్ ధరించి.. ట్రంప్ ఓ ట్రక్కును డ్రైవ్ చేసారు. గ్రీన్‌బే ర్యాలీకి దానిని తీసుకెళ్తూ.. నా ఈ చెత్త ట్రక్కును మీరు ఇష్టపడుతున్నారా..? అని మీడియాను ప్రశ్నించారు. అలా ర్యాలీలో ట్రంప్ తో పాటు ట్రక్కు కూడా సభా వేదిక వద్దకు వెళ్లింది. తమవాళ్లు ఈరోజు 'చెత్త' అనే పదం ట్రెండింగ్ లో ఉంది. మీరు చెత్త ట్రక్కును నడుపుతారా? అని అడిగారని, వెంటనే వాళ్లు దానిని తీసుకొచ్చారని ట్రంప్ చెప్పారు. ఇక బైడెన్ నోటి దూలతో చేసిన 'చెత్త' వ్యాఖ్యలు కమలా హ్యారిస్ విజయావకాశాలను బాగా దెబ్బతీశాయని విశ్లేషకులు తేల్చారు.అలా ట్రంప్ ప్రచారంలో సంచలనం సృష్టించిన చెత్త సేకరించే ట్రక్కును ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తీసుకురానున్నారట. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మెగా) థీమ్ తో ప్రమాణ స్వీకార ర్యాలీలో ఇది అభిమానులను అలరించనుందట.

### చెప్పినా కూతురు వినకపోవడంతో

## కంట్రీ మెయిడ్ గన్‌తో కాల్చి చంపాడు



**ముంబయి- నవభూమి:** మధ్యప్రదేశ్‌లో ఓ యువతిని పోలీసుల ముందే తండ్రి కాల్చి చంపాడు. ఇష్టంలేని పెళ్లి చేస్తున్నారని పెళ్లికి 4రోజుల ముందు తనూ గుర్జార్ ఇంటి నుంచి పారిపోయింది. పోలీసులతో పంచాయితీ పెట్టిన తండ్రి.. ఎంత
నాలుగు రోజుల్లో కూతురి పెళ్లి ఉండగా.. తండ్రి ఆమెను గన్‌తో కాల్చాడు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో మహేష్ గుర్జార్ అనే వ్యక్తి తన 20 ఏళ్ల కుమార్తెను పోలీసు అధికారుల ముందే కాల్చి చంపిన ఘటన చోటుచేసుకుంది. ఈ హత్య గ్వాలియర్ లోని గోలా కా మందిర్‌లో మంగళవారం జరిగింది. తనూ గుర్జార్ కుటుంబ పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టంలేదని వ్యతిరేకిస్తూ, తనకు నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకోవాలనుకుంది. కూతురు ఇంట్లో నుంచి వెళ్లిపోయింది.తనూ గుర్జార్ ఫ్యామిలీ ఆమెకు ఇష్టంలేని వ్యక్తితో పెళ్లి చేయాలని చూస్తుందని ఓ వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. నేను విక్కిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను. మా కుటుంబం ఫస్ట్ అతన్ని అంగీకరించింది, కానీ తరువాత ఆ పెళ్లి క్యాన్సల్ చేసింది. తండ్రి చెప్పిన వ్యక్తినే పెళ్లి చేసుకోవాలని నన్ను రోజూ కొట్టాతూ.. చంపేస్తామని బెదిరించారు. నాకు ఏదైనా జరిగితే, నా కుటుంబం బాధ్యత వహిస్తుందిని తనూ వీడియోలో చెప్పింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన విక్కీ అనే యువకుడితో తనూ ఆరేళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉంది. ఆమె అతన్నే వివాహం చేసుంటానని పట్టుబట్టింది. ఆ వీడియో ఆమె తండ్రి మహేష్ గుర్జార్ కి చేరింది. ఇది కూడా చదవండి :కిడ్నాప్ కేసు విషాదాంతం.. శవమై తేలిన సంజయ్, గ్రామస్థుల ఆందోళన
వీడియో వైరల్ అయ్యాక.. తండ్రి, కూతుళ్ల మధ్య వివాదాలు మరింత పెరిగాయి. కాంప్రమైజ్ కోసం సూపరింటెండెంట్ ధర్మవీర్ సింగ్‌తోపాటు పోలీసు అధికారులు మహేష్ గుర్జార్‌ను తీసుకొని తనూ ఇంటికివెళ్లారు. కుల పెద్దల సంఘం కూడా పంచాయితీకి వచ్చారు. సమస్యను పరిష్కరించడానికి అందరూ ప్రయత్నించారు. తండ్రి పెట్టిన చిత్రహింసలు, ఆమె సేఫ్టీ గురించి వన్ స్టాప్ సెంటర్‌కు వెళ్లతానని యువతి చెప్పింది.అందరూ మాట్లాడుకుంటుండగా.. మహేశ్ గుర్జార్ కూతురితో ఏకాంతంగా మాట్లాడాలని కుల పెద్దలను బయటకు పంపించాడు. తనూని ఆమె తండ్రి చాలా చేపు ఒప్పించడానికి ప్రయత్నించాడు. ఎంతకూ ఆమె వినలేదు. దీంతో కోపోద్రిక్తుడైన తండ్రి మహేష్ గుర్జార్ తనతోపాటు తెచ్చుకున్న కంట్రీ మేయిడ్ గన్‌తో కుమార్తె ఛాతిపై కాల్చాడు. తనూ నుదిటి, మెడ, కన్నుపై గన్‌తో కాల్చడంతో ఆమె చనిపోయింది. అదే గన్‌తో బెదిరించి యువతి తండ్రి తప్పించుకోవాలని చూశాడు. కానీ అక్కడే ఉన్న పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. జనవరి 18న జరగాల్సిన తనూ పెళ్లి.. ఇష్టంలేని పెళ్లి వివాదంతో ఆమె చావుకు కారణమైంది.

## టిబెట్‌లో ఆగని భూ ప్రకంపనలు..168 గంటల్లో 3600 సార్లు..



**ముంబయి- నవభూమి:** టిబెట్‌లోని షీగాజే డింగ్రి కౌంటీలో జనవరి 7న 9.05 గంటలకు భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.1గా నమోదైంది. వరుసగా ఆరుసార్లు భూమి కంపించింది. దీని తాకిడికి 126 మంది పౌరులు మరణించారు. మరో 188 మంది గాయపడ్డారు. నేపాల్‌లో ఉన్న ఖుబు హిమాలయాల్లో భూకంపం వచ్చినట్లు గుర్తించారు. అక్కడి లబుసేకు ఈశాన్యంగా ఉన్న డింగ్రీ కౌంటీకి చెందిన త్సోగో టౌన్‌షిప్ ను కేంద్రంగా ఇది ఏర్పడిందని చెబుతున్నారు. భూమిలోపల 10 కి.మీ అడుగున ఇది సంభవించింది. 168 గంటల్లో 3, 614 సార్లు..
చైనా-నేపాల్ సరిహద్దులో ఉన్న ప్రాంతం టిబెట్. పర్వతాలు, లోయలతో నిండి ఉంటుంది. ఇక్కడే తీవ్రస్థాయిలో భూమి కంపించింది. దీని ఎఫెక్ట్ చైనా, కొంత భారత్‌ల మీద కూడా పడింది. అయితే తాజాగా మరో విషయం తెలిసింది. జనవరి 7 తర్వాత నుంచి ఇప్పటివరకు భూమి కంపిస్తూనే ఉందని చెబుతోంది నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ. ప్రతిరోజు ఏదో ఒక సమయంలో భూ ప్రకంపనలు వస్తూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం 5.2 తీవ్రతతో మళ్ళీ భూకంపం వచ్చింది. మొత్తం 168 గంటల్లో 3, 614 సార్లు భూమి కంపించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ చెప్పింది. భూమి 3%-%5 మధ్య తీవ్రతతో అనునిత్యం కంపిస్తోంది. దీంతో టిబెట్‌లో ప్రజలు వణికిపోతున్నారు. మళ్ళీ ఎక్కడ పెద్ద ప్రమాదం ఎదుర్కోవలసి వస్తుందోనని భయపడుతున్నారు. దీని వలన తాము నిద్రలేని రాత్రులను గడుపుతున్నామని అక్కడి ప్రజలు చెబుతున్నారు. జనవరి 14తేదీ ఒక్కరోజునే 150సార్లు భూమి కంపించింది. ప్రమాదం ఎక్కడ.. టిబెట్‌లోని షిగాజ్ అనేది షిగాజ్ ప్రావిన్స్‌లోని ఒక ప్రాంతం. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న దీనిని షిగాస్టే అని కూడా అంటారు. టిబెట్ లోని అత్యంత పవిత్రమైన నగరాలలో ఇద ఒకటి. బౌద్ధమతంలో ప్రముఖ వ్యక్తి అయిన పంచన్ లామా తాలూకా సాంప్రదాయక స్థానం. ఇక్కడే ఎక్కువగా భూ ప్కంపనలు వస్తున్నాయి. ఈ కౌంటీలో 27 గ్రామాలు, సుమారు 60 వేల జనాభా ఉంది. ఈ పీఠభూమి ప్రాంతం శక్తివంతమైన భూకంపాలకు గురయ్యేదిగా గుర్తించారు. ఇది టెక్టోనిక్ యురేషియన్, ఇండియన్ ప్లేట్లు కలిసే చోట ఉంది. ఇవి తరుచుగా తీవ్ర శక్తితో ఢీకొంటున్నాయి. దాని వల్లనే భూకంపాలు సంభవిస్తున్నాయి.

### పెద్ద చదువులు చదివి సన్యాసం..

## కుంభమేళలో ఐఐటీ బాబా వైరల్





**న్యూఢిల్లీ-నవభూమి:**కుంభమేళలో ఓ బాబా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. జేఈఈలో 731వ ర్యాంక్ సాధించి ఐఐటీ బాంబైలో ఎరోస్పేస్ ఇంజినీరింగ్ చదివాడు. పెద్ద ఉద్యోగాలు లక్షల జీతాలు వదిలేసి అభయ్ సింగ్ 2021లో సన్యాసం తీసుకున్నాడు. అతని ఇంటర్వ్యూలు ప్రస్తుతం ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి.
ఆల్ ఇండియా జేఈఈ ఎంట్రన్స్‌లో 731 ర్యాంక్.. లక్షల జీతం.. లగ్జరీ లైఫ్.. కోట్ల విలువైన ప్రాజెక్టులు అన్నీ వదిలేశాడు. కెనడా వెళ్లాడు అక్కడా ఉండలేక తిరిగొచ్చాడు. ఫొటోగ్రఫీలో ఇంటర్న షిప్ చేసి టాప్ మ్యాగజైన్‌లో పని చేశాడు. నెలకు రూ.లక్ష జీతం. అక్కడ కూడా నచ్చలేదని వదిలేశాడు. మొదలు పెట్టిన ప్రతి కొత్త పనిలో విరక్తి పుట్టేది.చదివిందేమో పెద్ద పెద్ద చదువులు.. తీసుకున్నదేమో సన్యాసం. అవును నిజం.. 2025 మహాకుంభమేళలో బయటపడిన ఐఐటీ బాబా పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. ఇతన్ని చూస్తే.. ఎక్కువ చదివితే ఉన్న మతి పోతుంది.. అనే సామెతే గుర్తొస్తోంది.ఐఐటీ బాంబైలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ డిగ్రీ చదివాడు. భవ బంధాలు, కుటుంబం, కెరీర్, ఇళ్లు అన్నీ వదిలేసి కాషాయం కప్పాడు. ఆయన గురించి విన్న వారంతా నోర్లు వెల్లబెట్టాల్సిందే. చిన్న వయసులోనే ఆయన ట్రాక్ రికార్డులు పదుల్లో ఉన్నాయి. అలాంటి వ్యక్తి ఎందుకు సన్యాసం తీసుకున్నాడు? సైంటిస్టు కావాల్సిన అతను సన్యాసిలా ఎందుకు మారాడు? జీవితంలో ఆయన నేర్చుకున్న విషయాలేంటి? దేని కోసం అన్వేషిస్తూ.. జీవితంపై విరక్తి చెంది అతను విభూది రాసుకున్నాడు? చాలా ఆసక్తికరమైన విషయాలు ఐఐటీ బాబా లైఫ్ హిస్టరీలో ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు చూద్దాం..
దేనికి పనికి రాడి వాడిని, సోమరిబోతుని సన్యాసి అని తిడుతుంటారు. మరో పక్కా సన్యాసిలా మారిన వారిని దైవస్వరూపంగా కొలుస్తాము. ఈ రెండిటికి అసలు పొంతనే లేదు. అలాగే ఇప్పుడు మనం చెప్పుకునే వ్యక్తి గతానికి, వర్తమానానికి సంబంధమే లేదు. మసాని గోరఖ్, బతుక్ భైరవ్, రాఘవ్, మాధవ్, సర్వేశ్వరి, జగదీష్... ఇన్ని పేర్లలో ఆయన పేరు ఏమని చెప్పాలి? అతని అసలు పేరు అభయ్ సింగ్. ఆయన సాధించిన విజయాలు తెలిస్తే.. అవాక్ అవుతారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళకు హాజరైన ఓ బాబా గురించి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కోట్ల మంది భక్తులు గంగా సంగమంలో పుణ్యస్నానం ఆచరించడానికి వస్తున్నారు. అలాగే సాధువులు, సన్యాసులు కూడా మహాకుంభమేళకు వచ్చారు. వారిలో ఓ బాబా గురించి ప్రస్తుతం ఇంటర్‌నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.
హర్యానాలోని ఝుజ్జర్‌కు చెందిన అభయ్ సింగ్ జేఈఈ ప్రవేశ పరీక్షలో 731వ ర్యాంక్ సాధించాడు. ఇంటర్మీడియేట్ వరకు తనకు ఐఐటీ గురించి తెలియదట. జేఈఈలో ర్యాంక్ సాధించాలని ఓ సంవత్సరం చదువు ఆపి.. కోచింగ్ తీసుకున్నాడు. తర్వాత ఐఐటీ బాంబైలో ఎరోస్పేస్ ఇంజినీరింగ్ చదివాడు. డబ్బు, ఉద్యోగం కోసం తను చదవుకోలేదని ఐఐటీ బాబా చెబుతున్నాడు. ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చదవడానికి వెళ్లిన అభయ్ సింగ్‌ను తత్వశాస్త్రంతో ప్రభావితమయ్యాడు. పోస్ట్ మాడర్నిజం, ఎపిస్టెమాలజీ అతని ఇన్‌ట్రెస్ట్ పెరిగింది. డిజైనింగ్ పట్ల కూడా ఆయనకు ఆసక్తి ఉంది. ఇంజినీరింగ్ పట్టా తీసుకున్నాక మాస్టర్ ఇన్ డిజైన్ చేశాడు. 2 నెలల పాటు ఉత్తరాఖండ్‌లో ఫోటోగ్రఫీ చేసాడు. తర్వాత 2012 నుండి 14 వరకు కోచింగ్‌లో ఫిజిక్స్ బోధించాడు. కెనడా వెళ్లాడు. దానికోసం కఠినమైన హైలెస్ట్ పాస్ అయ్యాడు. అక్కడ కూడా ఉండలేక మళ్లీ ఇండియాకు తిగిరి వచ్చేశాడు. 2021లో అభయ్ సింగ్ సన్యాసం తీసుకున్నాడు. మనాలీలో కూర్చొని %ూ ఎముబ్అటబశ్రీ జూశ్రీుఎవ్ాశీ స్త్రవ్ శ్రీశీర్% అనే ఇంగ్లీష్ బుక్ రాశాడు.

**సోషల్ మీడియాలో ఇంటర్వ్యూలు వైరల్**

తన జీవితంలో చాలా సందర్భాల్లో చనిపోతానని అనిపించిందని అభయ్ సింగ్ బాబా చెప్పాడు. అలాంటి సందర్భాల తర్వాత ఆయన మనసుకు మించి ఆలోచించడం మొదలు పెట్టాడు. సద్గురువు వద్దకు వెళ్లి, తొమ్మిది నెలలు సద్గురు ఆశ్రమంలో ఉన్నాడు. అక్కడ అతని అహం నాశనం అయ్యిందట. %××ు% ముంబై, కెనడా నుంచి వచ్చాను. ఇవన్నీ అక్కడే వదిలేశానని అభయ్ సింగ్ చెప్పాడు. అభయ్ సింగ్ ఖురాన్, హదీత్, బౌద్ధ పుస్తకాలు అన్ని మతాల పుస్తకాలు చదివాడు. చైనా చరిత్ర, ఈజిప్టు, భౌతిక శాస్త్రం, సైన్స్, గణితం, గణాంకాలు, వాస్తుశిల్పం, జ్యోతిష్యం గురించి కూడా చదివాడు. సన్యాసం తీసుకున్నాక చల్లటి నీటితో స్నానం చేయడం ప్రాక్టీస్ చేశనని చెప్పాడు. ఆ బాబా నవ్వుతూ కనిపిస్తున్నాడు. అతని నవ్వుకు సీక్రెట్ ఏంటని ఓ జర్నలిస్ట్ అడగగా.. ఏమి చేయాలి, ప్రపంచం ఎప్పుడైనా అంతం కావచ్చు. నవ్వుతూ చచ్చిపోతానని సమాధానం ఇచ్చాడు. జీవితం గురించి ఆయన చెప్తున్న సత్యాలు చాలా మందిని ఆకర్షితులను చేస్తున్నాయి. అందుకే సోషల్ మీడియాలో ఆయన ఇంటర్వ్యూలు వైరల్ అవుతున్నాయి. జీవితాన్ని త్యజించడానికి ఐఐటీ బాబా అన్వేక్షిస్తున్నట్లు బాబా చెబుతున్నాడు.

## కేజ్రీవాల్‌కు 'ఖలిస్థానీ' ముప్పు.. ఇంటెలిజెన్స్ సమాచారం



**ముంబయి- నవభూమి:** 'ఆప్' కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు ఉందని, ఖలిస్థాన్ సానుభూతిపరులు ఆయనపై దాడికి కుట్ర పన్నారని నిఘా వర్గాల సమాచారం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటు ఢిల్లీలోనూ, అటు పంజాబ్‌లోనూ శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, ప్రధానంగా కేజ్రీవాల్‌పై దాడి జరగవచ్చని అనుమానిస్తున్నారు. ఇద్దరు ముగ్గురు ఖలిస్థానీ మద్దతుదారులు ఢిల్లీకి బయలుదేరినట్టు కూడా చెబుతున్నారు. దీని వెనుక పాక్ ఐఎస్ఐ హస్తం ఉందని కూడా అనుమానిస్తున్నారు.

**దైవం నాతో ఉంది..**

న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేజ్రీవాల్ బుధవారంనాడు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నిఘా వర్గాల హెచ్చరికలపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ.. "ఉపర్‌వాలా బచాయేగా.." అంటూ సమాధానమిచ్చారు. భగవంతుడి చూపు ఎవరి వైపు ఉందో వారిని ఎవరూ ఏమీ చేయలేరని, దైవం తనతో ఉందని చెప్పారు. ఎవరైనా ఆయుష్షు ఎంతుంటుందో అంతకాలమే బతుకుతారని, అది పూర్తి కాగానే దేవుడు పిలిపించుకుంటాడని అన్నారు.
కాగా, కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ ప్రాథమిక సమాచారం ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కేజ్రీవాల్ 'జడ్ ప్లస్' క్యాటగిరి భద్రతలో ఉన్నారు. పైలట్, ఎస్కార్ట్ టీమ్, క్లోజ్ ప్రొటక్షన్ స్టాఫ్, సెర్చ్ అండ్ ఫ్రిస్క్ యూనిట్లతో సహా 63 మంది సిబ్బంది ఆయనకు రక్షణగా ఉన్నారు



# మెగా హీరోకి తప్పని పైరసీ కష్టాలు.. లోకల్ ఛానల్‌లో ప్రసారం అయిన 'గేమ్ ఛేంజర్'



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం SaveTheCinemaఅని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు.



## ట్రెడిషనల్ డ్రెస్సులో అంజలి హై గ్లామర్ డోస్


తెలుగు, తమిళ చిత్రాలలో తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అంజలి, కెరీర్ ఆరంభం నుంచే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తమిళం నుంచి వచ్చిన ఆమె, 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది. సహజమైన అభినయం, అర్థవంతమైన పాత్రలతో అంజలి అనేకమంది అభిమానుల మనసు దోచుకుంది. కమర్షియల్ చిత్రాలు, కంటెంట్ బేస్డ్ సినిమాల్లోనూ విజయవంతంగా నడిచిన ఆమె, 'గీతాంజలి' వంటి చిత్రాలతో తన ప్రతిభను మరోసారి నిరూపించుకుంది. ఇది చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు ముప్పు ఇటీవల 'గేమ్ ఛేంజర్,' 'గాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషిస్తూ, అంజలి తన కెరీర్‌లో మరో మెట్టు ఎక్కింది. వెబ్ సిరీస్‌లలో కూడా తన నటనతో అభిమానులను సంపాదించుకుంటూ, నటిగా తన పరిధిని విస్తరించుకుంది. ప్రతి పాత్రలో కూడా కొత్తదనాన్ని కనబరుస్తూ, కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, కథానాయికగా తన సత్తా చాటుతుంది. ఇక సంక్రాంతి పండుగ సందర్భంగా అంజలి లేటెస్ట్ గా షేర్ చేసిన ఫోటోలు, ఆమె అందం, డ్రెస్ స్టైల్ గురించి మరోసారి చర్చకు దారితీశాయి. అంజలి ధరించిన తెల్లటి లెహంగాలో హస్తకళా అందాలు పుష్పించేలా ఉన్న ఈ ఫోటోలు, సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మల్టీ కలర్ ఫ్లోరల్ డిజైన్, సింపుల్ జ్యూయెలరీతో ఆమె వేసుకున్న స్టైల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిఇది ఊహించని దెబ్బ! లైట్ మేకప్, సాదాసీదా ఆభరణాలతో అంజలి, సంప్రదాయాన్ని గ్లామర్‌తో మేళవించినట్టు కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె లుక్స్, డ్రెస్‌లో ఉన్న డిజైన్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలపై అభిమానుల ప్రశంసల వర్షం కురుస్తోంది. అంజలి ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులలో నటిస్తోంది. తమిళంలో ఒక బిగ్ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుండగా మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి. పలు వెబ్ సిరీస్ ప్రాజెక్టులపైనా దృష్టి సారించిన అంజలి, విభిన్నమైన పాత్రల ద్వారా మరింత పేరు సంపాదించేందుకు సిద్ధంగా ఉంది.

## ఇది చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు ముప్పు



రామ్ చరణ్, శంకర్ కాంబోలో దిల్ రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన రెండు రోజుల్లోనే పైరసీ బయటకు వచ్చేసింది. హై క్వాలిటీ ప్రింట్ బయటకు రావడంతో పాటు లోకల్ ఛానల్స్, బస్‌ల్లో ఈ సినిమాను టెలికాస్ట్ చేస్తున్నారు. దాంతో థియేటర్‌కి జనాలు ఎలా వస్తారు అంటూ ఫ్యాన్స్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాతలను ఛాలెంజ్ చేసి మరీ సినిమాను పైరసీ చేసిన వారి గురించి ప్రస్తుతం పోలీసులు వెతుకుతున్నారు. సోషల్ మీడియా అకౌంట్స్ ఆధారంగా వారిని పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు. ఇది ఊహించని దెబ్బ! గేమ్ ఛేంజర్ సినిమా లీక్ అయ్యి బస్సుల్లో, లోకల్ ఛానల్స్‌లో ప్రసారం కావడంపై నిర్మాత ఎస్‌కేఎన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా ద్వారా ఆయన స్పందించారు. సినిమా ఇండస్ట్రీలో ఇది అత్యంత బాధాకరమైన విషయంగా ఆయన పేర్కొన్నారు. 5 రోజుల క్రితం వచ్చిన సినిమాను అప్పుడే లోకల్ ఛానల్‌లో, బస్‌ల్లో ఇతర ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌ల్లో చూడటం చాలా బాధగా ఉంది. ఇలా లీక్ కావడం చిన్న విషయం కాదు. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. సినిమా అంటే కేవలం నిర్మాత డబ్బు పెట్టడం, హీరో నటించడం, దర్శకుడు తీయడం మాత్రమే కాదు. ఈ సినిమా కోసం వేలాది మంది మూడు నాలుగు ఏళ్లు కష్టపడ్డారు. ఇంకా ఎంత రావాలి? సినిమాను లీక్ చేసే ముందు, సోషల్ మీడియా ద్వారా షేర్ చేసే ముందు సినిమానే జీవితంగా జీవిస్తున్న వేలాది మంది గురించి ఆలోచించండి. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబ్యూటర్స్ గురించి కాస్త ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇలా సినిమాలను లీక్ చేయడం వల్ల చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. సినిమా లీక్‌కి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సినిమా ఇండస్ట్రీకి ప్రభుత్వాలు కొంతలో కొంత అయినా భరోసా కలిగించినట్లు అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. %యాశ్రీంశీ =ఝు౧% - డే 1 కలెక్షన్లతో దుమ్ము రేపుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం' రామ్ చరణ్ డ్యూయెల్ రోల్ లో నటించిన గేమ్ ఛేంజర్ సినిమాను దాదాపుగా నాలుగు ఏళ్ల పాటు నిర్మించారు. దిల్ రాజు ఈ సినిమాకు రూ.500 కోట్లను ఖర్చు చేశారని తెలుస్తోంది. ఇంతటి భారీ బడ్జెట్ సినిమాలను ఇలా మొదటి రెండు మూడు రోజుల్లోనే లీక్ చేస్తే ప్రేక్షకులు థియేటర్‌కి వచ్చేది ఎలా, నిర్మాతలు పెట్టిన పెట్టుబడి వచ్చేది ఎలా అంటూ సగటు సినీ ప్రేమికుడు సైతం ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ప్రభుత్వాలు ఈ విషయమై సీరియస్‌గా తీసుకుంటే తప్పితే ముందు ముందు ఇలాంటివి జరగవు. గేమ్ ఛేంజర్ సినిమాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇండస్ట్రీ మొత్తం గొంతు విప్పాల్సిన సమయం ఇది. కానీ కొద్ది మంది మాత్రమే ఈ విషయమై స్పందిస్తున్నారు.

## కవలలతో నయన్-విఘ్నేష్ సంక్రాంతి వేడుకలు



నయనతార- విఘ్నేష్ శివన్ జంట ప్రేమ పెళ్లి, అన్యోన్య దాంపత్యం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ జంట తమ కవల పిల్లల ఆలనాపాలన చూసుకుంటూనే, సంసార సరిగమల్ని ఆస్వాధిస్తున్నారు. మరోవైపు నయనతార నటిగా కెరీర్ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తోంది. కోలీవుడ్ లో ఇప్పటికీ అగ్ర కథానాయికగా, బిజీ లైఫ్‌ని కొనసాగిస్తోంది. అయితే ఎంత బిజీ లైఫ్ ఉన్నా, పండుగల వేళ సెలబ్రేషన్స్ కోసం ఈ అందమైన జంట ఎప్పుడూ ముందుంటుంది. డిసెంబర్ చివరిలో క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా జరుపుకున్న నయన్-విఘ్నేష్ జంట ఇప్పుడు సంక్రాంతి సెలబ్రేషన్స్ ని అంతే వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకలకు సంబంధించిన అందమైన ఫోటోలను కూడా ఇన్ స్టాలో షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయిసంక్రాంతి సెలబ్రేషన్ ఈ ముచ్చటైన జంట తమ పిల్లలతో పాటు సాంప్రదాయ దుస్తులను ధరించి, చెరకు గడలు పండ్లు ఫలహారాల నైవేద్యంతో పూజలాచరించి చాలా సందడిగా కనిపిస్తున్నారు. పూర్తిగా వైట్ అండ్ వైట్ లుక్ లో పండగకు మారు రూపంలా, శాంతి చిహ్నంలా అందంగా కనిపిస్తోంది ఫ్యామిలీ. ముఖ్యంగా సరోగసి కిడ్స్ తెల్ల పంచెలు, తెల్లచొక్కాలతో పెద్దరికం తెచ్చారు ఫ్రేమ్‌కి. ప్రస్తుతం ఈ అందమైన ఫ్యామిలీ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్‌గా మారుతోంది. సకుటుంబ సపరివార సమేతంగా నయన్ సెలబ్రేషన్స్ ఎంతో ముచ్చటగొలుపుతున్నాయంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్త సంవత్సరంలో నయన్ అరడజను ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉంది. టెస్ట్, టాక్సిక్- ఏ ఫెయిరీ టేల్ ఆఫ్ గ్రోన్ అప్స్, మన్నంగట్టి, రక్కాయీ వంటి చిత్రాల్లో నటిస్తోంది. విష్ణువర్ధన్ తెరకెక్కిస్తున్న టైటిల్ లేని చిత్రంలోను నటిస్తోంది.

## డే 1 కలెక్షన్లతో దుమ్ము రేపుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం'



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంటోంది. విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి సెలవులను పూర్తిగా క్యాష్ చేసుకుంటోంది. ఫ్యామిలీ, కామెడీ, ఎమోషన్ల మేళవింపుతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించింది. అనిల్ రావిపూడి - వెంకటేష్ కాంబినేషన్లో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు అందుకున్నాయి. ఇక మరోసారి అదే స్థాయిలో ఈ కాంబినేషన్ దుమ్ము రేపుతోంది. ప్రేక్షకుల నుండి పాజిటివ్ టాక్ పొందిన ఈ సినిమా మొదటి రోజే మంచి కలెక్షన్లు రాబట్టింది. విడుదలకు ముందు నుంచే సినిమాపై మంచి హైప్ ఉండటంతో ఫస్ట్ డే బుకింగ్స్ హౌస్‌ఫుల్‌గా ముగిశాయి. ఇది చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు ముప్పు పండుగ సీజన్ కావడంతో కుటుంబ ప్రేక్షకుల ఆదరణ బాగా కనిపిస్తోంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా సంక్రాంతికి వస్తున్నాం అనేక రికార్డులను బద్దలు కొట్టే దిశగా సాగుతోంది. బాక్సాఫీస్ రిపోర్ట్ ప్రకారం, ఈ సినిమా మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా 25.72 కోట్ల షేర్‌ను రాబట్టింది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో మంచి ఆక్యుపెన్సీతో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ స్టార్ట్ తీసుకుంది. కామెడీతో పాటు వెంకటేష్ అభిమానులకు కావలసిన మాస్ ఎలిమెంట్లు ఈ సినిమాలో పుష్కలంగా ఉండటంతో ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఫస్ట్ డే కలెక్షన్లలో నైజాం, సీడెడ్ ఏరియాల్లో ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. అలాగే, కర్ణాటక, ఓవర్సీస్ మార్కెట్లలోనూ సినిమాకు మంచి ఆదరణ లభించింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు టాక్ బాగా ఉండటంతో రాబోయే రోజుల్లో కలెక్షన్లు మరింతగా పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సినిమా పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియన్స్‌ను బాగా ఆకర్షిస్తుందనే నమ్మకంతో మేకర్స్ భారీ ప్రమోషన్లు నిర్వహించారు.

నవక్రీడ

## ఫెదరర్ రికార్డును బ్రేక్ చేసిన జోకోవిచ్



ఫెదరర్ రికార్డును బ్రేక్ చేసిన జోకోవిచ్

మెల్‌బోర్న్: టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్(% కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓపెన్ ఎరాలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడిన ఘనతను జోకోవిచ్ దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు రోజర్ ఫెదరర్ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడవ రౌండ్‌లోకి ప్రవేశించిన జోకోవిచ్ ఈ కొత్త మైలురాయి చేరుకున్నాడు. గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీల్లో ఇప్పటి వరకు జోకోవిచ్ 430 మ్యాచ్‌లను గెలుచుకున్నాడు. ఆ జాబితాలో రోజర్ ఫెదరర్ 429 మ్యాచ్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్‌టైం రికార్డును బ్రేక్ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు జోకోవిచ్ చెప్పాడు. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన జోకోవిచ్.. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకెళ్తున్నాడు. టెన్నిస్‌ను ప్రేమిస్తాను, పోటీలను ప్రేమిస్తాను, ప్రతిసారి బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను, 20 ఏళ్లుగా గ్రాండ్‌స్లామ్ పోటీల్లో ఆడుతున్నానని, ఓడినా..గెలిచినా.. పూర్తిగా ఆటను ఆస్వాదిస్తానన్నాడు.

## విజయ్ దేవరకొండతో సెల్ఫీ దిగిన టీమ్‌ఇండియా యువ క్రికెటర్..



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ %ం% స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు.తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

## ఇండియా ఓపెన్



ఢిల్లీ: ఈ ఏడాది రెండో బీడబ్ల్యూఎఫ్ ఈవెంట్ అయిన ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌కు మంగళవారం తెరలేవనుంది.

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా నేటి నుంచి ప్రారంభం కాబోయే ఈ ఈవెంట్‌లో భారత్ భారీ బృందాన్ని బరిలోకి దింపింది. ఏకంగా 21 మంది షట్లర్లు ఇండియా ఓపెన్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం భారత బృందాన్ని నడిపించనున్నారు. ఇటీవలే వివాహం చేసుకున్న స్టార్ షట్లర్ సింధు.. పెండ్లి తర్వాత ఆడనున్న తొలి టోర్నీ ఇదే. సింగిల్స్ విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, రజావత్, మాళవిక, ఆకర్షి, అనుపమ బరిలో ఉన్నారు. మహిళల డబుల్స్‌లో త్రిసా-గాయత్రి ద్వయానికి తోడుగా మరో ఏడు జంటలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో నాలుగు జోడీలు ఈ టోర్నీ బరిలో నిలిచాయి.

Pri[illegible] web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**